సూర్య
నేటి దినపత్రిక
17వ వసంతంలోకి
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
మంగళవారం | 30 ఏప్రిల్ 2024 | పేజీలు 11

## తిరుమలలో ఆరణి శ్రీనివాసులు ఇంటింటి ప్రచారం



**తిరుమల మేజర్‌న్యూస్:** తిరుమలలో కూటమి అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కూటమి అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు తిరుమల వాసులు బ్రహ్మరథం పలికారు..టిటిడి నిబంధనలకు అనుగుణంగా పార్టీ చిహ్నాలు, పార్టీ కండువాలు లేకుండా తెదేపా, జనసేనా, భాజపా ప్రచారం చేసింది. తిరుమల బాలాజీ నగర్,ఆర్.బి సెంటర్ వద్ద ప్రచారం నిర్వహించి ఓటర్లను కూటమి అభ్యర్థిగా గెలిపించాలని కోరారు. కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీనివాసుని సన్నిధిలో ప్రచారం మహా భాగ్యమని,ఐదు ఏళ్ళులో తిరుమలను వైకాపా కలుషితం చేశారని ఆరోపించారు.. దర్శనాల పేరుతో భక్తులను

మిగతా 2లో

### కూటమి ప్రచారానికి

## వైకాపా అల్లరి మూకలు ఆటంకాలు

- ప్రచారాన్ని అడ్డుకుంటున్న వైసీపీపై చర్యలు తీసుకోండి
- ఎస్పీకి కూటమి నేతలు ఫిర్యాదు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఓటమి భయంతోనే గత వారం రోజులుగా నగర పరిధి లోని వివిధ వార్డుల్లో ఎన్డీఏ కూటమి ప్రచారానికి వైసిపి అల్లరి ముకులు ఆటంకాలు సృష్టించుతున్నాయని, వెంటనే దాడులకు పాల్పడిన వైసిపి నాయకులపై చర్యలు తీసుకోవాలని ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. వైసిపి అల్లరి మూకలపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ కు ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు, టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్, నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇన్చార్జి సుగుణమ్మ, జనసేన ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ కలసి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. విజేందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కళ్ళముందు జరిగిన సంఘటన కూడా పోలీసులు పట్టించుకోవడంలేదని, ఒక వర్గానికి వత్తాసు పలికే విధంగా పోలీసులు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కూటమినేతలపై దాడులు చేస్తున్న పోలీసులు కేసులు నమోదు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఓటమి భయంతోనే గత వారం రోజులుగా తమ ప్రచారాన్ని వైఎస్ఆర్సిపి అల్లరి మొగుడు అడ్డుకుంటున్నాయన్నారు. దొడ్డాపురం వీధి, గిరిపురం, అనంతవీధి, సరోజినీ దేవి రోడ్డులలో మా కార్యకర్తలను వైసిపి నేతలు దారుణంగా కొట్టారన్నారు. ఫోటోలు, వీడియోలు ఆధారంగా దాడి చేసిన వైసీపీ కార్యకర్తలను గుర్తించి

మిగతా 3లో



## రేణిగుంటలో షాడో సర్పంచ్ పాలన!




- పేరుకే సర్పంచ్ పాలనంతా పట్టణ అధ్యక్షుడుదట
- ప్రశ్నించిన వారికి నా నిర్ణయమే అధిష్టాన నిర్ణయం అంటూ హుకూం
- పంచాయతీ పరిధిలో దినసరి కూరగాయల మార్కెట్, బస్టాండు పార్కింగ్, వారపు సంత రుసుం వసూలుపై కన్ను

**రేణిగుంట, మేజర్ న్యూస్:** ఉమ్మడి జిల్లాలోనే రేణిగుంట మేజర్ గ్రామ పంచాయతీ. ఆ పంచాయతీలో ఇప్పుడు పాలన గాడి తప్పుతోంది. ఇందులో భాగంగానే ఇక్కడ ఓ నాయకుడు పంచాయితీపై, పంచాయతీలో విధులు నిర్వహించే సిబ్బందిపై పెత్తనం రోజు రోజుకి తారస్థాయికి పెరిగిపోతుంది. దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దుకోవాలనే ఆలోచనలో కొందరు అధికార పార్టీకి చెందిన పట్టణ అధ్యక్షుడు పంచాయతీలో చేతివాటం ప్రదర్శిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల సమరం మోగుతున్న తరుణంలో ఢిల్లీ నుండి గల్లి స్థాయి నాయకులు, వార్డు స్థాయి నుంచి జిల్లా స్థాయి నాయకులు ఎన్నికల హడావిడిలో మునిగి తేలుతున్న తరుణంలో ఇదే సరైన సమయమని గ్రహించిన ఆ నాయకుడు పంచాయతీ పరిధిలో దినసరి కూరగాయల మార్కెట్, బస్టాండు పార్కింగ్, వారపు సంత రుసుము వసూలుపై కన్నేశాడు. గత నెల 31 తారీకున ముగిసిన టెండర్ గడువు ముగియడంతో ఏప్రిల్ 1 నుండి ఈనెల 26 వరకు గ్రామపంచాయతీ సిబ్బంది ద్వారా వసూలు చేపిస్తున్నది. ఈ తరుణంలో ఇది పసిగట్టిన ఆ నాయకుడు పంచాయతీలో కొందరు అధికారులను తన గుప్పెట్లో పెట్టుకొని పాత టెండరుదారుడికే (తన సన్నిహితుడికి) మరో నెల రోజులు పాటు కట్టబెట్టి యత్నం చేపట్టాడు. పం చాయతీలో ఇంత జరుగుతున్న

మిగతా 2

## మే నెల సామాజిక పెన్షన్లు డీబీటీ ద్వారా బ్యాంక్ అకౌంట్లకు జమ

- బ్యాంక్ అకౌంట్లు లేని వారికి సచివాలయ సిబ్బంది ద్వారా ఇంటి వద్దకే పెన్షన్‌ల పంపిణీ
- జిల్లాలో 2,72,864 మంది లబ్దిదారులకు రూ.79.87 కోట్లు పంపిణీ
- చిత్తూరు పట్టణంలో గంగ జాతరకు మే 14 న చాటింపు 21, 22 న గంగ జాతర ఉత్సవాలు
- జిల్లా కలెక్టర్ సగిలి షణ్మోహన్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సగిలి షణ్మోహన్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వృద్ధులు, దివ్యాంగుల సంక్షేమం దృష్ట్యా మే నెల సామాజిక పెన్షన్ నగదును బ్యాంక్ అకౌంట్లు ఉన్న లబ్దిదారులకు డిబిటి ద్వారా వారి వ్యక్తిగత బ్యాంకు ఖాతాలకు నేరుగా జమ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎస్.షణ్మోహన్ తెలిపారు. సోమవారం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో జిల్లాలో మే నెల సామాజిక పెన్షన్‌లు పంపిణీ పై,ఎలక్షన్ అప్డేట్స్ పై జిల్లా కలెక్టర్ పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అధిక ఉష్ణోగ్రతలు కారణంగా, వృద్ధులు, దివ్యాంగుల సంక్షేమం దృష్టిలో ఉంచుకుని వారికి సహాయపడే విధంగా సచివాలయాలకు రానవసరం లేకుండా ఆధార్ నెంబర్ తో లింక్ అయిన బ్యాంక్ అకౌంట్లకు పెన్షన్ లను డిబిటి పద్ధతి ద్వారా నేరుగా జమ చేసేలా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని తెలిపారు. జిల్లాలో వివిధ పెన్షన్ ల కింద మే నెలలో 2,72,864 మంది లబ్దిదారులకు రూ. 79.87 కోట్లు పంపిణీ చేయాల్సి ఉండగా, 1,92,021 లబ్దిదారుల బ్యాంక్ అకౌంట్లు ఆధార్ నెంబర్ తో లింక్ అయి ఉన్నాయని, వీరికి డిబిటి ద్వారా మే 01వ తేదిన పెన్షన్ నగదు జమ చేసే కార్యక్రమం చేస్తామని, మిగిలిన 80,843 మందికి సైతం మే 01 వ తేదీనే సచివాలయ సిబ్బంది ద్వారా ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ పంపిణీ కార్యక్రమం ఎంపిడిఓల

మిగతా 2లో

## ఆర్థిక లావాదేవీలపై పటిష్ట నిఘా ఉంచాలి

- సాధారణ ఎన్నికల రాష్ట్ర ప్రత్యేక వ్యయ పరిశీలకులు నీనా నిగం



**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** నిష్పాక్షిక పారదర్శక ఎన్నికల నిర్వహణకు ఎన్నికల నిర్వహణలో భాగంగా చేసే ఆర్థిక లావాదేవీలు, ఖర్చులు, ఇతర వ్యయాలపై పటిష్ట నిఘా ఉంచాలని సాధారణ ఎన్నికల రాష్ట్ర ప్రత్యేక వ్యయ పరిశీలకులు నీనా నిగం పేర్కొన్నారు. సోమవారం ఉదయం చిత్తూరు, తిరుపతి జిల్లాల ఎన్నికల కమిషన్ నుండి కేటాయించబడిన వ్యయ పరిశీలకులు.... 25- చిత్తూరు పార్లమెంట్ నియోజక వర్గ పరిశీలకులు శంకర్ ప్రసాద్ శర్మ.. పుంగనూరు, నగరి, జీ.డి నెల్లూరు అసెంబ్లీ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు ఎస్. శ్రీనివాస కన్నా... చిత్తూరు, పూతల పట్టు, పలమనేరు, కుప్పం అసెంబ్లీ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు రోహన్ ఠాకూం 23- తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు ప్రదీప్ కుమార్ చంద్రగిరి, తిరుపతి, శ్రీకాళహస్తి, సత్యవేడు అసెంబ్లీ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు విజీ శేషాద్రి గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి అసెంబ్లీ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు మీను ఓలా తిరుపతి కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ లతో కలిసి రెండు జిల్లాల అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్లకు,

మిగతా 2లో

## వరప్రసాద్ ఎస్సీ నా.. బీసీ సీనా...? - తేల్చే వారెవరూ...!

07 పేజీలో



## మే నెల సామాజిక పెన్షన్లు డీబీటీ ద్వారా బ్యాంక్ అకౌంట్లకు జమ

(మొదటిపేజీ తరువాయి..)

ఆధ్వర్యంలో నిర్దేశించిన సచివాలయ పరిధిలో ఆయా సచివాలయ సిబ్బంది ద్వారా చేపట్టడం జరుగుతుందన్నారు. లబ్దిదారులకు ఒకటి కంటే అధికంగా బ్యాంక్ అకౌంట్లు ఉన్న నేపథ్యంలో వారికి పెన్షన్ నగదు జమ చేసిన అనంతరం సంబంధిత బ్యాంక్ నుండి టెక్స్ట్ మెసేజ్ లు అందుతాయని, అలా మెసేజ్ లు అందని నేపథ్యంలో సచివాలయాల వద్దకు వెళ్లి వివరాలు తెలుసుకునే ఏర్పాటు చేయడం జరుగు తుందన్నారు. నగదు పంపిణీలో సాంకేతిక కారణాల ద్వారా బ్యాంక్ అకౌంట్ల కు నగదు జమ కాని పక్షంలో మే 01 వ తేది తరువాత లబ్దిదారుల ఇంటి వద్దకు వెళ్లి నగదు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పెన్షన్ నగదు విత్ డ్రా చేసుకోవడానికి బ్యాంక్ ల వద్ద ప్రత్యేక కౌంటర్ లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మే 02 న బ్యాంక్ ఉద్యోగులకు ఎన్నికల విధుల పై శిక్షణ కు హాజరు కానున్న సందర్భంగా వారు బ్యాంక్ ల వద్ద అందుబాటులో ఉండక పోవచ్చునని, మే 03 వ తేదిన పూర్తి అందుబాటులో ఉంటారని ఈ విషయాన్ని లబ్దిదారులు గమనించాలని తెలిపారు. పెన్షన్ ల పంపిణీ పై పూర్తి పర్యవేక్షణ ఉంటుందని, వీలైనంత త్వరగా పెన్షన్ ల పంపిణీ పూర్తి చేయడం జరుగుతుందన్నారు. పెన్షన్ ల పంపిణీ లో ఎటువంటి సమస్యలు, అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సాధారణ ఎన్నికలు -2024 నేపథ్యంలో చిత్తూరు పట్టణంలో గంగా జాతర కు మే 14 న చాటింపు . . మే 21, 22 న గంగ జాతర నిర్వహణ ఉంటుందని ఈ విషయాన్ని పట్టణ వాసులు, భక్తులు గమనించాలని తెలిపారు. సాధారణ ఎన్నికలు - 2024లో భాగంగా నామినేషన్ల విత్ డ్రా గడువు ముగిసినదని, చిత్తూరు పార్లమెంట్ కు సంబంధించి 19 మంది ఎన్నికల బరిలో నిలువనున్నారని తెలిపారు. ప్రతి బ్యాలెట్ యూనిట్ లో ఒక ఈ వి ఎం కు 16 మంది అభ్యర్థులు, రెండవ ఈ వి ఎం కు ముగ్గరు అభ్యర్థులు, ఒక నోటా ఉండనుందని తెలిపారు. అబ్జర్వర్లు, పొలిటికల్ పార్టీల సమక్షంలో ఎన్నికల విధి నిర్వహణకు పోలింగ్ పార్టీ లను తయారు చేయడం జరిగిందని, ఇందులో ఒక గెజిటెడ్ ఆఫీసర్, ఒక సూపర్వైజర్, నలుగురు సహాయక సిబ్బంది మొత్తం 6 మంది ఉండనున్నారన్నారు. జిల్లాలో 1,771 పోలింగ్ స్టేషన్ లకు 1,771 పోలింగ్ పార్టీ లను ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందులో నగరి, వడమాలపేట మండలాలలోని పోలింగ్ స్టేషన్లకు సంబంధించి పోలింగ్ పార్టీలను తిరుపతి జిల్లా నుండి కేటాయించడం జరుగుతుందన్నారు. మే 11 న పోలింగ్ పార్టీ లకు పోలింగ్ స్టేషన్ కేటాయింపు జరుగుతుందన్నారు. పోలింగ్ విధుల్లో పాల్గొంటున్న ప్రతి ఉద్యోగికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించడం జరుగుతుందని, చిత్తూరు జిల్లాలో ఎన్నికల విధులు నిర్వహించనున్న 16,547 మంది పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకోగా వీరిలో 11,914 మంది చిత్తూరు జిల్లాలో ఓటు హక్కు కలిగి ఉన్నారని, 4,633 మంది ఇతర జిల్లాలో ఓటు హక్కు కలిగిన వారుగా ఉన్నారన్నారు. చిత్తూరు జిల్లాలో ఓటు హక్కు కలిగిన వారికి మే 05న సంబంధిత నియోజకవర్గంలో, ఇతర జిల్లాల్లో ఓటు హక్కు కలిగిన వారు జిల్లా కేంద్రం లో తమ పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకోవడానికి అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. మే 02వ తేది నుండి ఎన్నికల సామగ్రిని పూర్తి స్థాయిలో సిద్ధం చేసుకోవడం జరుగుతుందని, 3, 4 వ తేదిలలో పి ఓ లు, ఏపిఓ లకు నియోజకవర్గ స్థాయిలో శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో 596 మంది ఇంటి నుండే తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారని ఈ కార్యక్రమం 6, 7 తేదీలలో చేపట్టడం జరుగుతుందన్నారు. మే 01 వ తేది నుండి ఓటర్ స్లిప్ ల పంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు. సి-విజిల్ యాప్ ద్వారా అందిన ఫిర్యాదులు అందిన వంద నిముషాల వ్యవధిలో స్పందించడం జరుగుతుందని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో శిక్షణ కలెక్టర్ డి.హిమ వంశీ డి ఆర్ ఓ బి. పుల్లయ్య, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పింఛన్ విషయంలో ఆందోళన వద్దు

**పెళ్లకూరు, మెజర్‌న్యూస్:** మండలంలో ఉన్న పింఛన్ దారులు మే మాసం సంబందించిన పింఛన్ విషయంలో ఎవరూ ఆందోళన చెంద వద్దని మండల ఎంపిడిఓ అన్నపూర్ణ రావు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మే నెల మాసానికి సంబందించిన పింఛన్ పింఛన్ దారులకు వారి ఖాతాల్లో జమ అవుతుందని వారు తెలిపారు. పింఛన్ దారులుకు ఆధార్ లింక్ ఐన బ్యాంకు అకౌంట్ లో పింఛన్ నగదు జమ అవుతుందని వారు తెలిపారు.దివ్యాంగులు నడవలేని స్థితిలో ఉన్న వారికి సచివాలయం సిబ్బంది నేరుగా ఇంటివద్దకు తెచ్చిస్తారని వారు పేర్కొన్నారు.

## టీడీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** గంగాధర నెల్లూరు టిడిపి అభ్యర్థి డాక్టర్ వి.ఎం థామస్, చిత్తూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి దగ్గు మళ్ళ ప్రసాద్ రావు లను గెలిపించాలని థామస్ తమ్ముడు నిది ఓటర్లను అభ్యర్థించారు. సోమవారం మండలంలోని దిగువ పలాలు పంచాయతీలో ఇంటింటికి వెళ్లి టిడిపి అభ్యర్థులను గెలిపించాలని కరపత్రాలు పంపిణీ చేసి ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో దగ్గు మళ్ళ ప్రసాదరావు వారి బృందం, మండల పార్టీ అధ్యక్షుడు లోకనాథ్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ మోహన్ మురళి, యూనిట్ ఇంచార్జ్ సుధాకర్ రెడ్డి, బూత్ కమిటీ కన్వీనర్ వెంకటరమణారెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు బాలాజీ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు నాగిరెడ్డి, సుధాకర్, రామయ్య, గోవిందస్వామి, బి ఎం రవి, బుజ్జి బాబు, వరప్రసాద్, చిన్నబ్బా తదితరులు పాల్గొన్నారు.



టీడీపీ ఎంపీ ఎమ్మెల్యేల అభ్యర్థులు గెలిపించాలని కరపత్రాలు పంపిణీ చేస్తున్న పార్టీ నేతలు

## రేణిగుంటలో షాడో సర్పంచ్ పాలన!

(మొదటిపేజీ తరువాయి..)

పంచాయతీ ప్రథమ పౌరుడికి ఏమాత్రం కనీస సమాచారం అనేది ఇవ్వకుండా పంచాయతీ కార్యాలయంలో షాడో సర్పంచ్ గా పాలనను దర్జాగా సాగిస్తూ ప్రజల, పంచాయతీ సొమ్మును కాజేస్తున్నారు. ఈత తంగానికి సంబంధించి పంచాయతీల పాలక మండల్ సభ్యులకు ఎవరికి తెలియకుండా పంచాయతీ కార్యాలయ అధికారులతో చీకటి రిజ్వల్వేషన్ సృష్టించి కట్ట పెట్టేందుకు ఈ అవినీతి కార్యక్రమానికి దర్జాగా శ్రీకారం చుట్టారు. పంచాయతీ సర్పంచ్ ఆలస్యంగా తతంగం అంతా గ్రహించిన సర్పంచ్ పంచాయతీ కార్యాలయంలోని సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ ఘటనపై డిపిఓని వివరణ కోరగా టెండర్ గడువు ముగిసిన విషయం వాస్తవమే అందుకు సంబంధించి నెలలు నెల రోజులకు వసూలు కొరకు అనుమతి పెట్టుకున్నరు. కానీ రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల కోడ్ ఉన్న నేపథ్యంలో ఇలాంటి వాటికి అనుమతి నిరాకరించడమైనదిని పాత వారికి ఎటువంటి సంబంధం లేదని, వాటికి సంబంధించి పంచాయతీ సిబ్బంది వసూలు చేయాలని పంచాయతీ సిబ్బందికి సూచనలు జారీ చేశామని తెలిపారు. ఏదేమైనాప్పటికీ పంచాయతీలో ఇటువంటి అవినీతి కార్యక్రమాలు కోకొల్లలుగా ఉన్నాయని తోటి సిబ్బంది చెవులు కోరుకుంటున్నారు. ఇదేమిటి అని ప్రశ్నిస్తే కార్యాలయ సిబ్బంది ప్రశ్నిస్తే అంతా శ్రీకాళహస్తి అధిష్టానంకి నేను చెప్పుకుంటాను నేను చెప్పిన విధులు మీరు చేస్తే చాలు అంటూ హుకుం జారీ చేస్తున్నాడని సిబ్బంది అంతర్గత ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పంచాయతీపై పూర్తిస్థాయిలో ప్రభుత్వా అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా నిధులుకు సంబంధించి పంచాయతీ వ్యవహారాలకు సంబంధించి అన్ని అవినీతిమయం అవుతున్నాయి అని సిబ్బంది పంచాయితీ వాపోతున్నారు. ఈ సార్వత్రిక ఎన్నికలు ముగిసి ఫలితాలు వచ్చేవరకు ఉన్నతాధికారులు పంచాయితీపై కాస్త శ్రద్ధ చూపాలని కోరుకుంటున్నా పంచాయతీ ప్రజలు.

**ఘటనపై ఓ అగ్ర నాయకుడు ఆగ్రహం...**

ఈ ఘటనకు సంబంధించి ఎన్నికల పర్యవేక్షణలో భాగంగా మండలానికి వచ్చిన అగ్ర నాయకుడికి విషయం తెలియడంతో ఎన్నికలవేళ ఇలాంటి ఘటనలు అవసరమా ఎన్నికలవేళ పార్టీపై వ్యతిరేక ప్రభావం చూపుతోందని అని ప్రశ్నించగా అదిష్టానం దృష్టికి వెళితే ఏమవుతుందని ఆగ్రహించగా అటువంటిది ఏదైనా ఉంటే నేను చూసుకుంటానని మీరు నాకు సలహాలు చెప్పాల్సిన అంత అవసరం లేదని దురుసుగా వ్యవహరించాడు అని విశ్వసనీయ సమాచారం.

## తిరుమలలో ఆరణి శ్రీనివాసులు ఇంటింటి ప్రచారం

(మొదటిపేజీ తరువాయి..)

దోచుకుంటున్నారన్నారు. తెదేపా అధికారంలోకి వచ్చాక భక్తులకు సౌకర్యవంతంగా దర్శనాలు చేయిస్తామన్నారు. ఇది వరకు ఉన్న స్థానికుల దర్శనాలను పునరుద్దరణ చేసి మంగళవారం దర్శన భాగ్యం కల్పిస్తామని కూటమి అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు తెలిపారు. వైకాపా పాలనలో మంచి చేశామని తిరుపతి ప్రజలను మోసం చేశారని,తన తనయుడు అభినయ్ రెడ్డి గెలుపు కోసం తితిదే నిధులను భూమన కరుణాకరరెడ్డి వాడారని తెదేపా తిరుపతి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ అన్నారు. ఐదు సంవత్సరాలకు ఖర్చు అయ్యే టిటిడి నిధులను భూమన కరుణాకరరెడ్డి తితిదే ఛైర్మన్ అయ్యాక మూడు సమావేశాలకు మంజూరు చేశారని ఆరోపించారు. తిరుమలలో అనధికార దుకాణాలపై జరిగిన అక్రమాలపై టిడిపి వచ్చాక క్షేత్ర స్థాయిలో విచారణ చేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రి పనబాక లక్ష్మీ, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, నర్సింహ యాదవ్, మందలపు మోహన్ రావు, జేబి శ్రీనివాసు, కోడూరు బాలసుబ్రమణ్యం, వూకా విజయ్ కుమార్, శ్రీధర్ వర్మ, కందాటి సురేష్, చినబాబు తిరుమల టిడిపి అధ్యక్షుడు రాజు యాదవ్, సెక్రటరీ శివ షణ్ముగం, రాజు, దేవ, ఆనంద్, ట్యాక్సీ యూనియన్ వైస్ ప్రెస్ డెంట్ బాబు పాల్గొన్నారు.



## ఆర్థిక లావాదేవీలపై పటిష్ట నిఘా ఉంచాలి

(మొదటిపేజీ తరువాయి..)

అకౌంటింగ్ టీమ్ లకు సంబంధించిన అధికారులను భారత ఎన్నికల కమిషన్ ప్రతినిధి రాష్ట్ర ప్రత్యేక వ్యయ పరిశీలకులు నీనా నిగం సమీక్షించి దిశా నిర్దేశం చేసి మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేయాల్సి ఉందని పేర్కొన్నారు. ఆర్థిక లావాదేవీలు, నగదు బట్వాడా, బహుమతులు, ఇతర వస్తువులు తరలింపు, మద్యం రవాణా తదితర అంశాలపై నిరంతర పర్యవేక్షణ, నిఘా ఉండాలన్నారు. అధికారులు అందరిపట్లా నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ ఎన్నికలను అత్యంత పారదర్శకంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు కృషి చేయాలని సూచించారు.

**జిల్లాలో పటిష్ట చర్యలు తీసుకుంటున్నాం : జిల్లా కలెక్టర్**

సమావేశంలో భాగంగా ముందుగా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ జిల్లాలో ప్రశాంత వాతావరణంలో నిష్పాక్షికంగా పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు చేపట్టిన చర్యల గురించి అధికారుల బృందానికి వివరించారు. 7చోట్ల అంతర్ రాష్ట్ర చెక్ పోస్టులు, 6 అంతర్ జిల్లాల చెక్ పోస్టులు, ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టులు 2 ఏర్పాటుతో, ఎస్ఎస్టి, ఎఫ్ఎస్టీ, జిల్లా ఫ్లయింగ్ స్క్వాడ్ బృంద ఏర్పాటుతో విస్తృత తనిఖీలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఇప్పటి వరకు ధన రూపేణా రూ.1.52 కోట్లు, మద్యం 8686 లీటర్లు విలువ రూ. 51.17 లక్షలు అనీ, ఫ్రీబిలు, విలువైన లోహాలు వంటివి అన్నీ కలిపి వెరసి మొత్తం 19.64 కోట్ల విలువైన వాటిని సీజ్ చేశామని, ఈఎస్ఎంఎస్ నందు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. వివిధ ఎన్ఫోర్స్మెంట్ బృందాలు 24%శ%7 క్షేత్ర స్థాయిలో పని చేస్తున్నాయని, నగదు తరలింపు, మద్యం రవాణాపై నిఘా ఉంచుతున్నాయన్నారు. 24లి7 పని చేసేలా కంట్రోల్ రూమ్ నుంచి సేవలందిస్తున్నామని పేర్కొన్నారు. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పటిష్ట చర్యలు చేపట్టామని, అందులో భాగంగా 16 మంది నోడల్ అధికారులను నియమించామని చెప్పారు. ఎన్నికల బరిలో ఉండే అభ్యర్థులకు వ్యయ నిర్వహణకు రిజిష్టర్, ఎన్నికల వ్యయ నిర్వహణ బుక్ లెట్ అందజేయడం జరుగుతోందని తెలిపారు. సీ-విజిల్ ద్వారా, ఇతర మార్గాల ద్వారా వచ్చే ఫిర్యాదులను నిర్ణీత సమయంలో పరిష్కరించామని వెల్లడించారు. జిల్లా గ్రీవెన్స్ కమిటీ(డిజిసి) ఏర్పాటు చేశామని ప్రతి రోజు రెండు సార్లు కమిటీ సమావేశమై సాధారణ పౌరుల వ్యాపారులకు సంబంధించిన నగదు సీజ్ అయి ఉంటే వాటి రికార్డులను స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ మేరకు పరిశీలించి సరిగా ఉంటే వారికి తిరిగి సొమ్మును వాపసు ఇవ్వడం జరుగుతోందని, ఇప్పటి వరకు డిజీసి నుండి 44 కేసులకు గాను రూ. 83.78 లక్షలు సీజ్ చేసిన మొత్తం నుండి 43 కేసులను పరిష్కరించి రూ. 82.89 లక్షలను సంబంధిత వ్యక్తులకు సదరు సీజ్ చేసిన మొత్తాన్ని అందజేయడం జరిగిందని తెలిపారు.

**నిష్పక్షపాతంగా వ్యవహరించాలి :** రాష్ట్ర ప్రత్యేక వ్యయ పరిశీలకులు

ఈ సందర్భంగా రాష్ట్ర వ్యయ పరిశీలకులు మాట్లాడుతూ పలు అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం జారీ చేసిన నిబంధనలను అధికారులంతా తు.చ. పాటించాలని సూచించారు. ఒకరికొకరు సహకరించుకుంటూ ఎన్నికలను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. సమాచార లోపం తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏమైనా సందేహాలుంటే రాష్ట్ర, జిల్లా స్థాయి ఎన్నికల అధికారులతో సంప్రదింపులు చేసి నివృత్తి చేసుకోవాలన్నారు. పార్టీలు గానీ, అభ్యర్థులు గానీ అనధికారికంగా ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయడానికి వీలులేదని, వారు చేసే ఆర్థిక లావాదేవీలపై నిరంతర పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రత్యేక గ్రీవెన్స్ కమిటీ ద్వారా సాధారణ పౌరుల నుంచి జప్తు చేసిన నగదును ఆధారాలను పరిశీలించి త్వరితగతిన వెనక్కి ఇచ్చేయాలని సూచించారు. ఆయా విభాగాల ఆధ్వర్యంలో జప్తు చేసిన నగదు, వస్తువుల వివరాలను ఈ.ఎస్.ఎం.ఎస్. పోర్టల్ లో ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలన్నారు. బ్యాంకు లావాదేవీలపై నిరంతర పర్యవేక్షణ ఉండేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా ఎక్స్పెండిచర్ నోడల్ అధికారి చరణ్ రుద్రరాజు, ఎన్నికల సెక్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వైకాపా అల్లరి మూకలు ఆటంకాలు

(మొదటిపేజీ తరువాయి..)

కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. పులివెందుల నుంచి రౌడీలను తిరుపతికి తరలించింది మీరు కాదా అని ప్రశ్నించారు. ఇప్పుడు కూడా పులివెందుల రౌడీలు తిరుపతి నగరంలో తిరుగుతున్నారని, ఇంతవరకు పోలీసులు వాటిని పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. వేలకోట్లు అక్రమ ఆస్తులను కరుణాకర్ రెడ్డి ఎలా కూడా పెట్టారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. మార్పు కోసం యుద్ధం చేయాల్సి వస్తే 99సార్లు శాంతియుతంగా ప్రయత్నిస్తాం....వందో సారి అసలైన యుద్ధం చేసేందుకు వెనుకడ బొమన్నారు. మరోసారి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అల్లరి మూకలు దాడికి దిగితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ప్రతిఘటించారు. ఈ సమావేశంలో టిడిపి సీనియర్ నాయకులు దంపురి భాస్కర్ యాదవ్, పూకా విజయ్ కుమార్, నగర అధ్యక్షులు వంటికుంట శంకర్ నారాయణ, కిరణ్ రాయల్, టిడిపి లీగల్ సెల్ నాయకులు, బిజెపి వరప్రసాద్, యశ్వంత్ రెడ్డి పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో టీడీపీ దళిత నాయకులు



**కుప్పం, మేజర్‌న్యూస్:** జరగబోవు సార్వత్రిక ఎన్నికలలో చంద్రబాబును లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపించుకోవడం లక్ష్యంగా కుప్పం నియోజకవర్గ దళిత నాయకులు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం నాడు కుప్పం నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు కన్నన్, కుప్పం నియోజకవర్గ టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు సుబ్బు, కుప్పం మండలం టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు శరవణ కుప్పం మండలం అడవిబూదుగూరు గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్తులను కలిసి జరగబోవు సార్వత్రిక ఎన్నికలలో ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి చంద్రబాబును అఖండమెజారిటీతో గెలిపించాలని కోరారు. నియోజకవర్గ పరిధిలోని దళితులందరూ ఏకమై చంద్రబాబును గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు కలైసెల్వం, గణేష్, రాజేంద్ర, సంపత్, దిలీప్ కుమార్, అజిత్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అలంకరణలో శ్రీ కొండ మల్లేశ్వర స్వామి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మాంబేడు పంచాయతీ డిఆర్అండ్ కండ్రిగ సమీపంలోని అరుణగిరి క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీ కొండమల్లేశ్వర స్వామికి సోమవారం అభిషేక పూజలు చేశారు. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. కార్యనిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. పంచముఖ ఆంజనేయస్వామిని భక్తులు దర్శించుకున్నారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వ హించారు. శివనామ కీర్తనలతో భక్తులను అలరిం పజేశారు.



ప్రత్యేక అలంకరణలో కొండ మల్లేశ్వర స్వామి

### వైభవంగా శ్రీకారం కోడి



జక్కిదొన మహాభారతం కార్యక్రమంలో శ్రీకారం కోడి

మండలంలోని జక్కిదొన మహాభారతం ఉత్సవాల్లో భాగంగా సోమవారం శ్రీకారం కొ డి కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. మహాభారతం యజ్ఞానికి ముందు శ్రీకారం కోడి కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీ. కార్యక్రమం మేళ తాళాలతో, పురోహితుల సమక్షంలో వైభవంగా జరిగింది. బొట్లవారిపల్లి గ్రామానికి చెందిన లోకనాథం నాయుడు, రాజేంద్ర నాయుడులు ఉభయదారులుగా వ్యవహరించినట్లు ఆలయ ధర్మకర్త మాధవ నాయుడు తెలిపారు.

## జిల్లా అధ్యక్ష పదవికి సమీర్ రాజీనామా

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ కంట్రిబ్యూటర్ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష పదవికి సమీర్ రాజీనామా చేస్తున్నట్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తన వ్యక్తిగత కారణాల వల్ల తన పదవికి రాజీనామా చేశానని ఇందుకు సంబంధించి ఇతర కారణాలు లేవని కావున రాష్ట్ర అధ్యక్షులు తన రాజీనామాను స్వీకరించవలసిందిగా కోరడం జరిగిందన్నారు.

# 2 నుంచి ఏపీఆర్ సెట్ ప్రవేశ పరీక్షలు

- 17 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహణ
- పరీక్షలకు హాజరుకానున్న10 వేల పైచిలుకు అభ్యర్థులు
- ఏపీ ఆర్ సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ దేవప్రసాదరాజు వెల్లడి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఏపీ ఆర్ సెట్ 2023-24 ప్రవేశ పరీక్షల షెడ్యూల్ విడుదలైందని, మే 2వ తేదీ నుంచి 5వ తేదీ వరకు ఈ పరీక్షలు నిర్వహించనున్నట్లు ఏపీ ఆర్ సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ బి.దేవప్రసాదరాజు తెలిపారు. ఎస్వీ యూనివర్సిటీలోని ఏపీ రీసెట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పరీక్షలు వివరాలను వెల్లడించారు. ప్రతి రోజూ ఉదయం 9 నుంచి 11 గంటల వరకూ, మధ్యాహ్నం 2: 30 గంటల నుంచి 4:30 గంటల వరకూ రెండు దశలుగా పరీక్షలు చేపట్టనున్నట్లు చెప్పారు. ఈ నెల 10వ తేదీ నుంచి రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వెబ్ సైట్ నుంచి హాల్ టికెట్లను విద్యార్థులు పొందవచ్చని సూచించారు. హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని ఎంపిక చేసిన 17 కేంద్రాల్లో పరీక్షలు జరుగుతాయన్నారు. ఈ పరీక్షలకు 10 వేల మందికి పైగా అభ్యర్థులు హాజరయ్యే అవకాశం ఉన్నట్లు చెప్పారు. వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకొని అవసరమైన ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మే 20 వ తేదీ నాటికి ఫలితాలు వెల్లడించి, జూన్ లో ఇంటర్వ్యూలు చేపడతామని ప్రొఫెసర్ దేవప్రసాదరాజు వివరించారు. ఈ సమావేశంలో ప్రొఫెసర్ కుసుమ హరినాథ్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ దేవప్రసాదరాజు

### ఒక్కసారి నాకు ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వండి

# నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చేస్తా

## - ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ థామస్

**కార్వేటి నగరం, మేజర్ న్యూస్:** మండలం అమ్మపల్లి, కేపీ అగ్రహారం, పంచాయతీలలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. జనసేన, బిజెపి, తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్డీఏ కూటమి నాయకులు ఇంటింటికి వెళ్లి ఉమ్మడి మేనిఫెస్టోను ప్రజలకు వివరించి రానున్న ఎన్నికల్లో టిడిపికి ఓటు వేసి గెలిపించాలని కోరారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఒక్కసారి నహ ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వండి నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపి చూపిస్తానని అన్నారు. అదేవిధంగా నియోజకవర్గానికి ఇండస్ట్రీ పార్క్ తీసుకొచ్చి యువతకు భారీ ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, జనార్దన్ రాజు, రమేష్, కుమార్, సురేష్, బిజెపి పార్టీ అధ్యక్షులు రామ్ శెట్టి రాజశేఖర్, జనసేన పార్టీ నాయకులు యుగంధర్ రాఘవ, గణేష్ రాజు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.





## వైసీపీది పసలేని మ్యానిఫెస్టో : కెవి నాయుడు

- కెవి నాయుడు ఆధ్వర్యంలో ముమ్మర ప్రచారం
- టెంకాయతోపులో ఇంటింటా ప్రచారం
- విజయ్ శ్రీ గెలిపించుకోవాలని వినతి

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ అధినేత సియం జగన్ మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల కొరకు విడుదల చేసిన వైసీపీ మ్యానిఫెస్టో పసలేని మ్యానిఫెస్టో అని సూళ్లూరుపేట నియోజకవర్గ రైతు విభాగ ఉపాధ్యక్షులు కె.వి నాయుడు అన్నారు.సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని టెంకాయతోపు గ్రామంనందు ప్రతి గడపకు వెళ్లి ప్రచారం చేశారు.తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల కొరకు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు.అదేవిధంగా సూళ్లూరుపేట నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ, బీజేపీ, జనసేన ఉమ్మడి శాసనసభ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నెలవల విజయ్ శ్రీ ని సైకిల్ గుర్తుపై ఓటు వేసి, అలాగే తిరుపతి పార్లమెంట్ బీజేపీ టీడీపీ జనసేన ఉమ్మడి పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వెలగపల్లి వరప్రసాద్ ను కమలం పువ్వు గుర్తు పై మీ అమూల్యమైన ఓటు వేసి అధ్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో నడవాటి లోకేష్ గౌడ్, జానా సుబ్రహ్మణ్యం గౌడ్, జానా రమేష్ గౌడ్, సుధీర్ నాయుడు, మాడా గురుమూర్తి గౌడ్, రఘు, పందు, వెంకటేష్, నవీన్, మునిబాబు, తిలక్ బాబు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యవసాయ సంఘ ఉపాధ్యక్షుడిగా బొప్పన లలిత్ కుమార్



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర వ్యవసాయ ఉద్యోగుల సేవా సంఘం కార్యవర్గంలో ఉమ్మడి చిత్తూరు జిల్లాకు స్థానం దక్కింది. ఏపీ వ్యవసాయ ఉద్యోగుల సేవా సంఘం నూతన కార్యవర్గ ఎన్నికలు విజయవాడలో ఏకగ్రీవంగా జరిగాయి. తిరుపతి జిల్లా వ్యవసాయ సహాయ సంచాలకులు కార్యాలయంలో పని చేస్తున్న బొప్పన లలిత్ కుమార్ ను రాష్ట్ర ఉపాధ్యక్షుడు గా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సర్వీస్ సమస్యలు, పదోన్నతుల సమస్యలు తదితర వాటిని సంఘం నేతల ద్వారా పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యక్షు లుగా ఎన్నికైన బొప్పన లలిత్ కుమార్ ను అభినందిస్తూ ఉమ్మడి చిత్తూరు జిల్లా వ్యవసాయ ఉద్యోగుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు లలిత్‌కు అభినందనలు తెలిపారు.

### వృద్ధాశ్రమానికి నిత్యావసర వస్తువులు వితరణ

**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** మాతృస్య అనాధ వృద్ధాశ్రమానికి రిటైర్డ్ టిటిడి డీఈవో ఓ. దేశాది రెండవ వర్ధంతిని పురస్కరించుకొని రూ. 15 వేలు విలువచేసే బియ్యం పప్పులు నిత్యవసర వస్తువులను ఆయన కుమారుడు ఓ వి ఎస్ ప్రసాద్ అందజేశారు. ఆశ్రమానికి 15 రోజులకు సరిపడే నిత్యవసర వస్తువులను అందజేయడం జరిగిందని ఓ వి ఎస్ ప్రసాద్ తెలిపారు. ప్రతి ఏటా తండ్రి జయంతి వర్ధంతులను పురస్కరించుకొని అనాధలను ఆదుకుంటున్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఓ వి ఎస్ ప్రసాద్ తో పాటు కుటుంబ సభ్యులు ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

## నడివీధి గంగమ్మకు వెండి పాదాలు వితరణ

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** చౌడేపల్లి నడివీధి గంగమ్మకు వెండి పాదాలు విరాళంగా అందించేందుకు సిద్ధం చేశారు. దాతలు చౌడేపల్లికి చెందిన శ్రీరామ్ గోపాల్ శ్రీరామ్ ప్రభావతమ్మ శ్రీరామ్ జగదీష్ శ్రీరామ్ హిమబిందులు రూ 1.5 లక్షల విలువ 1.1/2 కేజీ వెండి పాదాలను అమ్మవారికి తయారు చేశారు. ఈ మేరకు గంగ జాతర సందర్భంగా అమ్మవారికి బహుకరిస్తున్నట్లు దాతలు తెలిపారు. గతంలోనూ అమ్మవారికి వెండితో వివిధ రకాల ఆభరణాలను శ్రీరామ్ జగదీష్ చేయించిన సంగతి విధితమే గంగ జాతర రోజున ఏదోరకంగా అమ్మవారికి శ్రీరామ్ గోపాల్ ఇంటి నుంచి విరాళాలు ఇస్తుండడంతో నిర్వాహకులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.



## విద్యార్థుల ఉపాధి అవకాశాలకు టెక్నో- 24




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** డిగ్రీ విద్యార్థుల్లో కంప్యూటర్ సైన్స్ కోర్సుల ద్వారా మంచి ఉపాధి అవకాశాలు లభించడానికి విద్యార్థులకు మరింత నైపుణ్యతను పెంపొందిం చడం కోసం టెక్నో- 24 కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఎమరాల్డ్స్ డిగ్రీ కళాశాల డైరెక్టర్లు గిరిధర్, విశ్వనాథ్ తెలిపారు. సోమవారం కళాశాలలో కంప్యూటర్ సైన్స్ కోర్సు అభ్యసిస్తున్న ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సర విద్యార్థులకు టెక్నో- 24 అనే వినూత్న కార్యక్రమంలో కోడ్ రన్నర్, బ్లైండ్ ప్రోగ్రామింగ్, కోడ్ జిగల్, ఫ్లకాట్, కోడ్ దాజల్, డి బగ్గింగ్ వంటి వాటిలో పోటీలు నిర్వహించారు. ఇందులో కోడ్ దాజల్ లో ప్రథమ స్థానంలో దేవి, బిందు, దాక్షాయిని, ద్వితీయ స్థానంలో ఇందు, లక్ష్మీ సృజన, ప్రీతి, కోడ్ రన్నర్ లో ప్రథమ స్థానంలో భాను ప్రకాష్, శ్రీనివాసులు, ఇంద్ర వర్షిత్, ద్వితీయ స్థానంలో వంశీ, మారుతి, గణేష్, ఫ్లక్కాట్ లో ప్రథమ స్థానంలో షారోన్, జయశ్రీ, చైతన్య లక్ష్మి, ద్వితీయ స్థానంలో విష్ణువర్ధన్, పూర్ణచంద్ర, సాయి విగ్నేష్, కోడ్ జిగల్ లో ప్రథమ స్థానంలో ప్రత్యూష, సాయి శ్రీజ, జాహ్నవి, ద్వితీయ స్థానంలో ఇ.జాహ్నవి, శ్రావణి, సంధ్య, డి బగ్గింగ్‌లో ప్రథమ స్థానంలో జాహ్నవి, జ్ఞాన ప్రియ, ఐషా విజేతలుగా నిలిచారన్నారు. వీరందరికీ కళాశాల డైరెక్టర్లు బహుమతులు ప్రధానం చేసి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపసంచాలకులు మునిరత్నం, ప్రిన్సిపాల్ జాఫర్ వల్లి, నరసింహ, శ్రీనివాసులు, చేతన్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, ఈశ్వర్, రమేష్, నాగవేణి పాల్గొన్నారు.

## ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి నన్ను ఆశీర్వదించండి

**- శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ప్రజా ఆశీర్వాద పాద యాత్రలో భాగంగా సోమవారం శ్రీకాళహస్తి మండలం తొండమాన్‌పురం హరిజనవాడ, అరుంధతి వాడ, ఎగువ వీధి, మిట్ట వీధి, కోట వీధి, దిగువవీధి, తొండమనాడులో ఎన్నికల ప్రచారం శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి నిర్వహించారు. 2024 సార్వత్రిక ఎన్నికల యుద్ధానికి సిద్ధమంటూ గ్రామంలో అడుగుపెట్టిన ఎమ్మెల్యేకి ముందుగా బర్రి హేమభూషణ్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, వెంకట సుబ్బారెడ్డి,విజయ్ భాస్కర రెడ్డి, జయచంద్ర రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, వెంకట రెడ్డి,భరత్, కోటేశ్వర రెడ్డి, తొగురు చంద్ర శేఖర్, జి.చంద్ర, రాజా లక్ష్మీ, రవి కుమార్ రెడ్డి, మోహన్, తొగురు శ్రీనివాసుల, టీ.శేఖర్,సుధాకర్, వెంకటేష్, సురేష్, చిన్నం చెంగయ్య, కయ్యూరి దొరబాబు, గాలి హరి కృష్ణ, నారాయణ, చెంగాల్ రాయలు, రామ కృష్ణ రెడ్డి,



ఎమ్మెల్యేను గజమాలతో సత్కరిస్తున్న నాయకులు

పొలం భాస్కర్ రెడ్డి, బలరామయ్య, నాథ ముని రెడ్డి, గిరి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ గజమాలతో ఘనస్వాగతం పలికారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని రానున్న ఎన్నికల్లో మా సంక్షేమం కోసం అనునిత్యం శ్రమించిన జగనన్నకు ఓటు వేసి మిమ్మల్ని ఆశీర్వదిస్తామని భరోసానిచారు. ఈ కార్యక్రమంలో వయ్యాల కృష్ణారెడ్డి, వెంకట సుబ్బయ్య రెడ్డి,జయముని, కందాటీ ఈశ్వర రెడ్డి,రాఘవ రెడ్డి, వడ్ల తాంగల్ బాలాజీ ప్రసాద్ రెడ్డి,డి ముని, జయ కృష్ణా రెడ్డి, యుగంధర్ రెడ్డి, చంద్ర రెడ్డి, అమ్మపాల్యం చిట్టి, రఘు కేశవ రెడ్డి, చుక్కల కిరణ్, వయ్యాలా మనోహర్ రెడ్డి,భాను మూర్తి యాదవ్,గోపి గౌడ్, చెంగళ్ రాయలు, అంకయ్య, సుబ్బమ్మ, పోలి గుణ, ముని రాజా, శివ రెడ్డి, మనోహర్, టీ.రాజేంద్ర,రమణ, రామ చంద్రయ్య, గురవయ్య, వినాయక,హరి, సుధాకర్ రెడ్డి, దిలీప్, చంద్రారెడ్డి,ముని రాత్నం రెడ్డి, బాలి రెడ్డి,వెను రెడ్డి,మురళి, భక్త కంటేశ్వర రెడ్డి, చుక్కల మహేష్,మల్లిఖార్జున రాజు,సుబ్బు, రామచంద్రా రెడ్డి, రాఘవ రెడ్డి, వేంకటేశ్వర్లు నాయుడు,చంద్ర శేఖర్ నాయుడు, రాఘవ రెడ్డి మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తిరుచివాహనంపై ఊరేగిన వేణుగోపాలస్వామి

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలసిన శ్రీ రుక్మిణి సత్య భామ సమేత వేణుగోపాల స్వామి ఆలయంలో వసంతోత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం ఆలయంలో సుప్రభాత సేవతో మేల్కొల్పి. శుద్ధి తోమాల కొలువు పంచాంగ శ్రవణ మొదటి గంట కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయంలో మధ్యాహ్నం 2.30 గంటల నుంచి3. 30 గంటల మధ్యలో స్నాపన తిరుమంజనం, పాలు, పెరుగు, తేనే, హరితహారం చందన కూడిన తిరుమంజనం నిర్వహించారు. 4.30 నుండి 5:30 వరకు స్వామివారికి ఆస్థానం, 5.30 నుండి 7:30 ఉత్సవ ముత్తులను సర్వాంగ శుభ్రంగా అలంకరించి వేద పండితులు మంత్రోచ్చారణ ఊరేగుతూ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.





భక్తులు కర్పూర హారతి తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి అధికారులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## జగనన్న పాలనలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు

**- చెవిరెడ్డి ఆదరణ ఎనటికి మరలేం - గడపగడపలో చెవిరెడ్డి లక్ష్మికి మహిళలు హామి**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** మా జగనన్న పాలనలో మా ఇంటికే సంక్షేమ పథకాలు తెచ్చి ఇచ్చారు.... ఎమ్మెల్యే చెవిరెడ్డి ఆదరణ మేము ఎన్నటికి మరచి పోము.... లబ్ది దారులకు ఇంటికే పెన్షన్లు తెచ్చి ఇస్తున్నారు.. కరోనాలో చెవిరెడ్డి మా ప్రాణాలు కాపాడారు.. అలాంటి వారిని మరోసారి గెలిపించుకుంటే అందరికీ మంచిది.. అంటూ యర్రావారిపాళెం పంచాయితీ గ్రామస్తులు చెవిరెడ్డి లక్ష్మికి హామి ఇచ్చారు. యర్రావారిపాళ్యం మండల కేంద్రంలో సోమ వారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చెవిరెడ్డి లక్ష్మికి గ్రామస్తులు ఘన స్వాగతం పలికి పూల వర్షం కురిపించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల కోసం అందిస్తున్న పలు సంక్షేమ కార్యక్రమాల గురించి గ్రామస్తులకు తెలియజేశారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అందిస్తున్న పలు పథకాల వల్ల తమ కుటుంబాలు ఎంతో లబ్ధి పొందాయని.... వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి సీఎంగా గెలిపించుకుంటామని గ్రామస్తులు ముక్తకంఠంగా చెవిరెడ్డిలక్ష్మి కి తెలియజేశారు. ప్రతి ఇంటిలో మేలు జరుగుంటేనే జగనన్నను ఆశీర్వదించాలని, అలాగే ఎమ్మెల్యే చెవిరెడ్డి కుటుంబం వల్ల ప్రతి ఇంటిలో మేలు జరిగి ఉంటేనే నాబిడ్డ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కరోనా కష్టకాలంలో ప్రతి ఇంటిని ఆదుకున్నామని, పండగొచ్చిన... కష్టం వచ్చినా మా కుటుంబ సభ్యులా నియోజకవర్గంలో ప్రతి కుటుంబాన్ని ఆదుకున్నామని లక్ష్మి తెలిపారు. అభివృద్ధి ... సంక్షేమం.... చెవిరెడ్డి కుటుంబం ఆదరణ... ఇలాగే కొనసాగాలంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డమ్మ చెంగల్ రెడ్డి, పార్టీ కన్వీనర్ దేపట్ల నాగార్జున రెడ్డి, సర్పంచ్ ఎల్లమ్మ, స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఏప్రిల్ మాసపు సామాజిక భద్రత పెన్షన్లు మే నెలలో పంపిణీ

**- డిబిటి ద్వారా, డిబిటి యేతర విధానంలో సచివాలయం అధికారుల ద్వారా పంపిణీకి చర్యలు చేపడుతున్నాం**

**- పెన్షన్ దారులు ఎవరూ సచివాలయానికి రావాల్సిన అవసరం లేదు - జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్**

**తిరుపతి, మేజర్‌న్యూస్:** ఏప్రిల్ మాసానికి సంబంధించిన సామాజిక భద్రత పింఛన్లు మే నెలలో పంపిణీ చేయునవి ఈసిఐ మార్గదర్శకాల మేరకు ఆధార్ ఆధారిత బ్యాంకు అకౌంట్ ఉన్నవారికి వారి ఖాతాలోకి నేరుగా మే ఒకటో తారీఖున జమ చేయడం జరుగుతుందని, వికలాంగులకు, వయో వృద్దులకు మరియు మంచానికి పరిమితమైన వారికి వారి ఇంటి వద్దకే గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది ద్వారా మే ఒకటో తేదీ నుండి పంపిణీ చేయడం జరుగుతుందని, ఎవ్వరూ సచివాలయానికి పింఛన్ల కొరకు వ్యయ ప్రయాసలకోర్చి రావాల్సిన అవసరం లేదని సదరు విషయాన్ని పెన్షన్ దారులకు సంబంధిత ఎంపిడిఓ లు, మునిసిపల్ కమిషనర్లు పూర్తి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.సోమవారం



ఉదయం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ నుండి ఎంపిడిఓలు, మునిసిపల్ కమిషనర్లు, సచివాలయం సిబ్బందికి సంబంధిత అధికారులతో కలిసి సూచిస్తూ గ్రామ వార్డు సచివాలయ పరిధిలోని పెన్షన్ దారులకు డిబిటి ద్వారా వారి అకౌంట్‌కు నేరుగా పంపడం జరుగుతుందనీ, అలాగే గత నెలలో ఎవరికైతే డిబిటీ ఖాతా లేని వారికి వయో వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులు, మంచానికే పరిమితమైన వారికి ఇంటింటికీ పెన్షన్ పంపిణీ చేయబడిన వారికి ఈ నెల కూడా గ్రామ, వార్డు సచివాలయ అధికారుల ద్వారా పంపిణీ చేయాలని తెలిపారు. సంబంధిత ఎంపిడిఓ లు, మునిసిపల్ కమిషనర్లు సదరు బ్యాంకుల నుండి పెన్షన్ నగదును గ్రామ స్థాయిలో పంచాయితీ సెక్రటరీ, వెల్ఫేర్ కార్యదర్శినీ మరియు మునిసిపల్ పరిధిలో వార్డు అడ్మిన్, వార్డు డెవలప్మెంట్ సెక్రటరీనీ ఆతరైజ్ చేసి ఈనెల ఏప్రిల్ 30 తేదీననే పెన్షన్ నగదును విత్ డ్రా చేసి సిద్ధంగా అందుబాటులో ఉంచుకుని నిబంధనల మేరకు పంపిణీకి చర్యలు చేపట్టాలని సూచించారు. పెన్షన్ దారులు ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పెన్షన్ కొరకు సచివాలయానికి వెళ్లాల్సిన అవసరం లేదని తెలిపారు. బ్యాంకులలో పెన్షన్ నేరుగా జమ చేయబడిన వారు యూపీఐ, నెట్ బ్యాంకింగ్ ద్వారా వినియోగించుకోవాలని, ఎవరైనా బ్యాంకుకు వెళ్లి విత్ డ్రా చేసుకోవాలనుకుంటే అందరూ ఒకేసారి వెళ్లకుండా ఎండ తీవ్రత తక్కువ ఉన్న సమయంలో వెళ్లి డ్రా చేసుకోవాలని, బ్యాంకుల వద్ద పెన్షన్ కొరకు వచ్చే వారికి షేడ్, త్రాగు నీరు ఏర్పాటు చేయాలని సంబంధిత బ్రాంచ్ మేనేజర్లకు ఆదేశాలు ఇవ్వాలని ఎల్డిఎం కు సూచించారు. మే నెల ఒకటో తేదీ నుండి మూడు తారీఖు సాయంత్రం లోపు మే నెలకు అందాల్సిన పెన్షన్ల పంపిణీ పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. 100% పింఛన్ల పంపిణీ మూడు రోజుల్లోపు పూర్తి కావాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పథక సంచాలకులు డి.ఆర్.డి.ఎ ప్రభావతి, డి.ఎల్.డి.ఓలు సుశీల దేవి, ఆదిశేషా రెడ్డి, తిరుపతి, శ్రీకాళహస్తి, ఎల్డిఎం సుభాష్ డి.ఆర్.డి.ఎ. సిబ్బంది పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో కాకాణిని గెలిపించండి

**పెళ్లకూరు, మెజర్‌న్యూస్:** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డికి నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల ప్రచారం సోమవారం సర్వేపల్లి నియోజకవర్గంలో ప్రారంభం అవుతున్న సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సర్వేపల్లి నియోజకవర్గం నుండి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న కాకాణి గోవర్ధన్ రెడ్డికి ఫ్యాన్ గుర్తుపై మీ అమూల్య మైన ఓటు వేసి అధ్యధిక మెజారిటీతో గెలిపించాలని సర్వపల్లి ప్రజలను కోరారు.



# టీడీపీ గెలుపు చారిత్రాత్మకం కావాలి

**- చంద్రగిరి అభివృద్ధి బాధ్యత నా తండ్రి పులివర్తి నానిదే..**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** టిడిపి గెలుపు 2024 సార్వత్రిక ఎన్నికల్లో చారిత్రా త్మకం కావాలని చంద్రగిరి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ తెలిపారు. సోమవారం మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని, బాబు ఘూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగం గా ఆయన తిరుపతి రూరల్ మండలం, వేమూరు అరుంధతి వాడలో పర్య టించారు. టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. పులివర్తి వినీల్ ఇంటింటికీ తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాలను గురించి ప్రజలకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చంద్ర గిరి నియోజకవర్గ అభివృద్ధి నా తండ్రి పులివర్తి నాని దేనని స్పష్టం చేశారు. పరిశ్రమలు, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్స్ ఏర్పాటు ద్వారా ఉద్యోగ అవకా శాల కల్పనకు కృషి చేస్తారని చెప్పారు. పదవులు అడ్డం పెట్టుకొని సంపాది ంచడానికి రాలేదని, ప్రజలకు సేవ చేయడానికే నా తండ్రి పులివర్తి నాని పరితపిస్తున్నాంన్నారు. 25 ఏళ్ల తర్వాత చంద్రగిరి కోటపై పసుపు జెండా రెపరెపలు చూడబోతున్నామని పేర్కొన్నారు. నా తండ్రి పై నమ్మకంతో భారీ స్థాయిలో వైసీపీ నేతలు వలస వస్తున్నారని అన్నారు. అందరినీ గౌరవిస్తూ పార్టీలో వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి మద్దతు తెలిపాలని పులివర్తి వినీల్ కోరారు.



# ఎన్నికల నియమావళిలో వైసిపికి మద్దతు తెలుపుతున్న అధికారులు

**రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ఎన్నికల ప్రవర్తన నియమావళిలో విధులు నిర్వహించే ప్రభుత్వ అధికారులు వైసిపికి అండగా ఉంటున్నారని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సప్త గిరి ప్రసాద్ పేర్కొన్నారు. ప్రధానంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇండ్లు లక్ష్యంగా దాడులు చేస్తూ, వేధింపులు గురి చేస్తున్నారు గౌరవ ప్రదంగా ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తలని ఇబ్బందులు గురి చేస్తున్నారు. వైసిపి నాయకులు విచ్చలవిడిగా ఎన్నికల ప్రవర్తన నియమాలను ఉల్లంఘించినా సభలు సమావేశాలకు, అనుమతి లేకపోయినా విచ్చలవిడిగా నగదు, మద్యం పంపిణీ చేస్తున్న కనీసం కన్నెత్తి కూడా చూడటం లేదు. ముఖ్యంగా చిత్తూరు తెలుగుదేశం పార్టీ ఎంపీ అభ్యర్థి ఇంటిపైన కనీసం సెర్చ్ వారెంట్ లేకుం డానే తమకు విచక్షణాధికారాలు ఉన్నాయని, పది మంది అధికారులు ఇంటిలోకి చొరబడి తనిఖీలు పేరుతో భయానక వాతావరణం సృష్టించారు. పంచనామా రిపోర్టు కూడా సకాలంలో సక్రమంగా రాయకుండా ఉల్లంఘర్లకు పాల్పడ్డారు. అదే విధంగా తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గుర జాల జగన్మోహన్ కార్యాలయం పైన తెలుగుదేశం పార్టీ పట్టణ నాయకులు ఇండ్లపైన, కార్యాలయం పైన దాడి చేయడం దురదృష్టం. మరోపక్క వైసీపీ నాయకుల ఇంటి వైపు గానీ, కార్యాలయం వైపు గాని కన్నెత్తి కూడా చూడటం లేదు. ఇది ఇలా ఉండగా ఎన్నికల ప్రచారం నిర్వహించి వస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకుల వాహనాల్లో డబ్బు ఉందని, 28వ తేదీ వైసీపీ మూకలు దాడి చేసి , కిడ్నాప్ చేసి కొట్టి వారి దగ్గర ఉన్న చరవానులను స్వాధీనం చేసుకోవడం జరిగింది. దోచుకోవడం జరిగింది. ఈ విషయాన్ని పోలీసులకి తెలుపగా, పోలీసులు వచ్చి దెబ్బలు తిన్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తలని అదుపులోకి తీసుకోవటం, వైసీపీ నాయకుల్ని గౌరవంగా ఇంటికి పంపించి వేయడం చాలా దురదృష్టం. చట్టాన్ని సక్రమంగా అమలు చేయలేకపోవడమే. ఈ విధంగా ఈ ఎన్నికల ప్రవ ర్తన నియమావళి టీం వైసీపీ నాయకులకి తొత్తు ల్లాగా వ్యవహరిస్తున్నారు. వీరిని తక్షణం మార్చి వీరి పైన ఎన్నికలకమిషన్, భారత ఎన్నికల కమి షన్ చొరవ తీసుకొని చర్యలు తీసుకోవా ల్సిన అవసరం ఎంతై నా ఉందని, వీళ్ళ యొక్క వేధింపులు అక్రమాలు ఆగడానికి అడ్డు అదుపు లేకుం డా పోతుంది. చిత్తూరు జిల్లాలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగాలంటే ఎన్నికల నియమ నిబంధనలు ఉల్లంగించిన అధికారులు పై వెంటనే చర్యలు తీసుకోవాలని మీడియా ద్వారా జిల్లా ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, రాష్ట్ర పార్టీ బీసీ సెల్ అధికార ప్రతినిధి వెంకటేష్ యాదవ్, పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, తోనంపల్లి మండల ప్రధాన కార్యదర్శి మధు కుమార్ యాదవ్, రాధాకృష్ణ, గ్యాస్ రవి, తదితరులు పాల్గొన్నారు.



# రైతన్నకు అండగా.. జగనన్న ప్రభుత్వం

**- గ్రామాల్లోనే రైతు భరోసా కేంద్రాలు.. పెట్టుబడి సాయంగా రైతు భరోసా**

**-కూటమి లాగా వైసీపీకి జెండాల పొత్తులు లేవు**

**- నా నియోజకవర్గ ప్రజలే నా కుటుంబం**

**-దామల చెరువు పంచాయతీలో రూ.17.68 కోట్ల నిధులతో 173 అభివృద్ధి పనులు**

**- తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి వెల్లడి**

**- దామల చెరువు పంచాయతీలో అట్టహాసంగా సాగిన ఎన్నికల ప్రచారం**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** వ్యవసాయం దండగ అన్న ప్రభుత్వాలకు కనువిప్పు కలిగించేలా.. నేడు రైతన్నకు అండగా నేను ఉన్నానంటూ సీఎం జగనన్న ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి. రైతన్నకు పెట్టుబడి సాయంగా పంట వేసే సమయంలో రైతు భరోసా అందించడంతో పాటు గ్రామాల్లోనే ఆర్బీకేలు అందుబాటులోకి తీసుకొచ్చారని వెల్లడించారు. సోమవారం పాకాల మండలం దామలచెరువు పంచాయతీలో మన ఊరికి – మన మోహిత్ కార్యక్రమం నిర్వహించారు. బందార్లపల్లి నుంచి దామల చెరువు వరకు భారీ సంఖ్యలో బైక్ ర్యాలీ నిర్వహించారు. యువత ఉప్పొంగిన ఉత్సా హంతో పాల్గొన్నారు. చెవిరెడ్డి మోహిత్ రెడ్డి కూడా బైక్ నడిపి యువతలో మరింత ఉత్సాహాన్ని నింపారు. జగన్ నినాదంతో దామల చెరువుకు వెళ్ళే రహదారులు హోరెత్తాయి. పార్టీ జెండాలు రెపరెపలాడగా, ఇదే మా నమ్మకం అంటూ పార్టీ కండువాలు మెడలో వేసుకున్న నాయకులు, కార్య కర్తలు.. మోహిత్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినదించారు. రోడ్డు పొడవునా మహిళలు హారతులు పట్టారు. పూల వర్షంతో ఘనంగా స్వాగతం పలికారు. బాణసంచా పేలుళ్లతో పార్టీ శ్రేణులు మోత మోగించారు. మహిళలు, చిన్నా, పెద్దా అందరూ దారి పొడువునా మోహిత్ రెడ్డికి చేయి ఊపుతూ పలకరించారు.. ప్రతిస్పందనగా వారికి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నమస్కరించారు.. మోహిత్ రెడ్డి పలకరింపుతో యువత ఉప్పొంగి పోయా రు. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన పార్టీ శ్రేణులు, అభిమానులతో కలిసి చేపట్టిన ఎన్నికల ప్రచారం అట్టహాసంగా సాగింది. ప్రతి ఇంట కరపత్రం అందజేసి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ప్రతి ఇంట చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి విశేష స్పందన లభించింది. పాలకుడు అంటే ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి లా ఉండాలని చెప్తానన్నారు. మీ తండ్రికి తగ్గ తనయుడిగా పాలకుడవై ప్రజల మనస్సు గెలుచు కోవాలని ఆమె ఆకాంక్షిం చారు. అనంతరం బహిరంగ సమావేశంలో ప్రజలనుద్దేశించి ప్రసంగిం చారు. చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతిపక్ష పార్టీలు జత కట్టిన కూటమిలా.. వైసీపీకి జెండాల పొత్తులు లేవన్నారు. నాకు ఉన్న పొత్తు మంచి చేసిన ప్రజలతోనే అని సీఎం జగన్ అన్నారని చెవిరెడ్డి మోహిత్ రెడ్డి తెలిపారు. గత ఎన్నికల మేనిఫెస్టో హామీలను నూటికి 99 శాతం అమలు చేశారన్నారు. ఆయన ప్రతినిధిగా, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా, మీ బిడ్డ మీ వద్దకు వచ్చాడని తెలియజేశారు. మీ చల్లటి దీవెనలు, ఆశీస్సులు కోరుతున్నానన్నారు.

**నా ప్రజలే నా కుటుంబం....** నా నియోజకవర్గ ప్రజలే.. నా కుటుంబం అని, కష్టాలు వచ్చినా.. ఆపదలు ఎదురైనా అండగా ఉంటానన్నారు. పిలిస్తే పలికేంత అందుబాటులో ఉంటాను.. రావడం అలస్యమవుతుం దేమో గానీ, పక్కాగా వస్తానన్నారు.. దామల చెరువు పంచాయతీ మామిడి విస్తారంగా పండుతుందన్నారు.. ఇక్కడ నుంచి మామిడి దేశ విదేశాలకు ఎగుమతి అవుతుందన్నారు. మామిడి మార్కెటింగ్ అభివృద్ధికి చర్యలు చేపడతానని స్పష్టం చేశారు. అభివృద్ధి, సంక్షేమం అమలు చేస్తున్న వైసిపి ప్రభుత్వాన్ని, సీఎం జగనన్నను మనస్ఫూర్తిగా ఆశీర్వదించాలని కోరారు. గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో జరిగిన అభివృద్ధిని గుర్తించి ఓటు వేయాలని నా అక్క చెల్లెమ్మలు, నా అన్న దమ్ములను కోరారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అభివృద్ధి, సంక్షేమాన్ని కొనసాగించేందుకు చేయుతనందించాలని విన్నవించారు. మీరు ఈ ఎన్నికల్లో వేసే ఓటు మన ఉన్నతమైన భవితకు దోహదం చేస్తుందని పిలుపునిచ్చారు.

**అభివృద్ధి ఇలా..** పాకాల మండలంలో మేజర్ పంచాయతీ అయిన దామల చెరువులో రూ.17.68 కోట్ల నిధులతో 173 అభివృద్ధి పనులు చేపట్టామ న్నారు. సీసీ రోడ్లు, గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, ఆరోగ్య కేంద్రం, సమావేశ మందిరం, పాలసీతలకరణ కేంద్రం, గ్రామ వేదికలు, యోగా ధ్యాన మందిరం, డిజిటల్ లైబ్రరీ, కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్, మురుగునీరు కాలువలు, స్మశాన వాటిక, వసతులు కల్పన వంటి అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ నంగా నరేష్ రెడ్డి, మండల పార్టీ ఇంచార్జ్ కేశవ మూర్తి రెడ్డి, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ రఘుపతి, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ విక్రమ్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు నంగా కపి లేశ్వర్ రెడ్డి, భాస్కర్ నాయుడు, హరిప్రసాద్ రెడ్డి, గుండ్లూరుసురేష్, వైస్ ఎంపీపీ రహీం నాగూర్ బీ, సర్పంచు లు, ఎంపీటీసీలు, పంచాయతీ పార్టీ కన్వీనర్లు, సచివా లయం కన్వీనర్లు తది తరులు పాల్గొన్నారు.







# వైఎస్సార్సీపీ సునామి ధాటికి టీడీపీ కూటమి కొట్టుకుపోతుంది

**: ఎమ్మెల్సీ సిపాయి**

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్సీపీ సునామీ ధాటికి టీడీపీ కూటమి కొట్టుకు పోయి జగనన్న మరోసారి సీఎం కాబోతున్నాడని డాక్టర్ ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం అన్నారు. తొట్టంబేడు మండలంలోని కళ్ళిపూడి గ్రామంలో ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. మోసపూరిత వాగ్దానాలతో మాటలతో పొత్తులతో కలిసి ఎన్నికల్లో జగనన్నను ఢీ కొట్టేందుకు వస్తున్నారని, దీనిని బట్టి జగన్ మోహన్ రెడ్డి ఎంత భలవంతుడో, ధైర్యవంతుడో ప్రతిపక్ష పార్టీ నాయకులు చెప్పకనే చెబుతున్నారని అన్నారు. వైఎస్సా ర్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రకటించిన మేనిఫెస్టో విశ్వసనీయతకు, మాటతప్పని మడమతిప్పని నాయకత్వానికి గొప్ప నమ్మకం లాంటిదన్నారు. 2014 ఎన్నికల్లో టీడీపీ చంద్రబాబు రూపొందించిన మేనిఫెస్టోలోని అంశాలను ఏ ఒక్కటి అమలు చేయక ప్రజలను మోసం చేశారన్నారు. నేడు జగనన్న మేనిఫెస్టో ను పవిత్రమైన భగవద్గీత, ఖురాన్, బైబిల్ గా తలంచారని తెలిపారు. ఇచ్చిన మేనిఫెస్టోలో అమలు చేసి దేశంలోని ఇతర రాష్ట్రాలకు జగనన్న ఆదర్శంగా నిలిచారన్నారు. గతంలో మేనిఫెస్టో అంటే ప్రజలు నమ్మేవారు కాదని, అందుకు భిన్నంగా నేడు జగనన్న వచ్చిన తర్వాత మేనిఫెస్టోకు ఒక నమ్మకం, విశ్వసనీయత లభించిందన్నారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం 2019లో ఇచ్చిన హామీలను 99శాతం నెరవేర్చామని ధైర్యంగా చెబుతున్నామని, ఇదే ధైర్యం, దమ్ము టీడీపీ నాయకులకు ఉందా అని సూటిగా ప్రశ్నిస్తున్నామన్నారు. నవరత్నాలు అంటే తెలియని వారు రాష్ట్రంలో లేరని, అందులో తెలిపిన ప్రతి పథకాన్ని ప్రజలకు అందించామన్నారు. గతంలో హామీ ఇచ్చిన వాటికి మరింత కొనసాగింపుగా పథకాలను రూపొందించామని వాటిని తూచా తప్పకుండా నెరవేరుస్తామని పేర్కొన్నారు. నేడు చేపడుతున్న ఎన్నికల ప్రచారంలో తాము 2019 మేనిఫెస్టోను, 2024 మేనిఫెస్టోను ప్రజల వద్దకు తీసుకువెళ్తున్నామని, టీడీపీ కూటమి పార్టీ వారు రూపొందించిన మేనిఫెస్టోను ప్రజల వద్దకు తీసుకెళ్లేందుకు ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. రానున్న ఎన్నికలల్లో ప్రజలందరి దీవెనలు, భగవంతుని ఆశిస్సులతో రాష్ట్రంలో వైఎస్సార్సీపీ జెండాను ఎగురవేసి వైసీపీ ప్రభంజనం సృష్టిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రత్నం రెడ్డి, వడ్ల తంగల్ బాలాజీ ప్రసాద్ రెడ్డి,మురళి కృష్ణ రెడ్డి,రమనప్ప, తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించండి

**- దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా నాలుగు మాడవీధుల్లో 18, 22 వార్డ్‌లో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, వైయస్సార్సీపి నాయకులు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో వైయస్సార్సీపి తిరుపతి పార్లమెంట్ అభ్యర్థి గురుమూర్తి, శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బియ్యపు మధుసూదన్ రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## 100 కుటుంబాలు వైసీపీలో చేరిక

**పలమనేరు, మేజర్‌న్యూస్:** మున్సిపాలిటీ పరిధిలోని జగనన్న లేఅవుట్‌కు సంబంధించిన దాదాపు 100 కుటుంబాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో పలమనేరు ఎమ్మెల్యే వెంకటే గౌడ సమక్షంలో చేరారు. వారందరిని సాధారణంగా ఆహ్వానించి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిసంక్షేమ పాలన లో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల వారికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారు అన్నారు. ఈసారి జరగబోయే ఎన్నికల్లో జగనన్నను మల్ల ముఖ్యమంత్రి చేయాలని కోరారు. హేమంత్ కుమార్ రెడ్డి, మురళీకృష్ణ, మండి సుధా, క్యూ డి ఎస్ రాజేష్, ఎస్ కే ఎస్ జాఫర్ ,రమేష్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి,హేమంత్ యాదవ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించండి

**- జనసేన ఇంఛార్జి వినుత కోటా**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా సోమవారం శ్రీకాళహస్తి పట్టణం, ముత్యాలమ్మ గుడి వీధి, జెట్టి పాలెం, నెహ్రూ స్ట్రీట్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే స్థానానికి టీడీపీకి సైకిల్ గుర్తుకి ఓటు వేసి గెలిపించాలని, పార్లమెంట్ ఎంపీ స్థానానికి బీజేపీకి కమలం గుర్తుకి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరడం జరిగింది. ఉమ్మడి ప్రభుత్వంలో పవన్ కళ్యాణ్, నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజా సమస్యలు పరిష్కరిస్తామని ప్రజలకి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షుడు తోట గణేష్, జనసేన–టీడీపీ నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు పాల్గొన్నారు.



## తాగునీటి సమస్య పరిష్కరిస్తా : శివశంకర్

**పలమనేరు, మేజర్‌న్యూస్:** గంగవరం మండలంలోని కీలపట్ల పంచాయతీ పరిధిలో ఉన్న మాదిగ పల్లి గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని పలమనేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బివిఎం శివశంకర్‌కు ఆ గ్రామస్తులు విన్నవించుకున్నారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే తాను త్రాగునీటి సమస్యపై దృష్టి సాధిస్తానన్నారు. తాను ఏ గ్రామంలోకి వెళ్లిన అక్కడి ప్రజలు త్రాగునీటి సమస్య డ్రైనేజీ సమస్య రోడ్డులు సమస్య వంటివి ప్రధానంగా ఆయన దృష్టికి ప్రజలు తెలియజేస్తున్నారు. ఇప్పుడు జరగబోయే ఎన్నికల్లోరెండు ఓట్లు కాంగ్రెస్ పార్టీకి వేసి బివిఎం శివశంకర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు.



## టీడీపీ సూపర్ -6 పథకాలపై ప్రచారం

**కోట, మేజర్‌న్యూస్:** కోట మండల పరిధిలోని గూడలి పంచాయితీలో ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం టిడిపి సూపర్ సిక్స్ పథకాలపై ఆ పార్టీ మండల ఉపాధ్యక్షుడు పల్లె మల్లు వెంకట కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలోని పథకాల గురించి వివరించారు. గూడూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి పాశం సునీల్ కుమార్‌ను తిరుపతి పార్లమెంట్ కూటమి అభ్యర్థి వెలగపల్లి వరప్రసాదరావును గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పల్లె మల్లు వెంకట కృష్ణారెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యండి

**- వైసిపి మహిళ నేత బియ్యపు పవిత్ర రెడ్డి**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** 2024 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణం 33 వవార్డ్ ప్రాజెక్టు వీధిలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్ రెడ్డి కుమార్తె శ్రీపవిత్ర రెడ్డి బియ్యపు ప్రతి గడపకు వెళ్లి జగనన్న చేసిన అభివృధి, సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియచేస్తూ ప్రచారం నిర్వహించారు. ముందుగా పవిత్ర రెడ్డికి 33వ వార్డ్ వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. శ్రీపవిత్ర రెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తి టౌన్‌లో 30 సంవత్సరాలు లేని అభి వృద్ధిని మా నాన్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్ రెడ్డి చేసి చూపించారు.పట్టణ నాలుగు వీధుల్లో భూగర్భ విద్యుత్, హిందూ స్మశాన వాటిక కూడా ఏర్పాటు చేసారు, అదేవిధంగా స్వర్ణముఖి నదిసుందరీకరనాకు నాంది పలికారు. త్వరలోనే వాటిని కూడా పూర్తి చేస్తామని తెలిపారు. ఇప్పుడు ఎన్నికలు అనగానే అన్ని పార్టీలు ఏకమై ప్రజల వద్దకు వచ్చి మీకు ఎ సమస్య ఉన్న పరిష్కారిస్తమని కపట ప్రేమ చూపిస్తున్నారు. ఈ నాలుగు సంవత్సరాలు అదే నాయకులు ఏమైపోయారు మీరు అందరూ ఒక్కసారి ఆలోచించవలసిందుగా కోరుచున్నాను అని అన్నారు. గెలిచినప్పటి నుంచి మా నాన్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్ రెడ్డి నిరంతరం ప్రజాసేవలోనే ఉంటూ కరోనా కష్టకాలంలో సైతం ప్రాణాలు పణంగా పెట్టి ప్రజలకి సేవ చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జైకృష్ణారెడ్డి, భరత్‌కుమార్ రెడ్డి, మునస్వామి, శంకరు, సతీష్ రెడ్డి,సుకుమార్, పురుషోత్తం గౌడ్, ముని బాబు,కరీముల్లా,చిన్న, చంగమ్మ,ఆశిక్,ప్రభు, కామేష్,బుజ్జి రెడ్డి,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిట్టివేలు జయగోపాల్,మల్లికార్జున్ గౌడ్,మున్నా రాయల్, రవి, ఆర్కుడు శంకర్, తలప దామోదర్ రెడ్డి, మురళి, లక్ష్మీపతి రెడ్డి, శ్రీరాములు గౌడ్, మమతమ్మ, భారతమ్మ పాల్గొన్నారు.



ఓటు అభ్యర్థిస్తున్న బియ్యపు పవిత్ర రెడ్డి

## టీడీపీ తీర్థం పుచ్చుకున్న వైసీపీ మాజీ ఎంపీటీసీ

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** తూకివాకం, పంచాయతీ కొత్రమంగళంలో నిర్వహించిన ఇంటింటికి మీ బొజ్జల కార్యక్రమం బొజ్జల సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వైఎస్ఆర్సిపి మాజీ ఎంపీటీసీ నాగ సుబ్రహ్మణ్యం రెడ్డి మబ్బు దేవ నారాయణ నేతృత్వంలో బొజ్జల సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ తెలుగుదేశం పార్టీ కండువా కప్పుతున్నారు. నాగసుబ్రహ్మణ్యం రెడ్డి మాట్లాడుతూ జరగబోయే ఎన్నికల్లో శ్రీ కాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యేగా బొజ్జల సుధీర్ రెడ్డిని గెలిపించాలని సంకల్పంతో నేడు పార్టీ తీర్థం పుచ్చుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట మండల అధ్యక్షుడు ముని చంద్రారెడ్డి టిడిపి పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా రేణిగుంట పంచాయతీ వార్డు సభ్యులు ఎంజిరెడ్డి, రేణిగుంట మాజీ సర్పంచ్ జ్యోతి నారాయణ, పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## డ్రైవర్స్ కాలనీ ప్రజలకు అల్పాహారం

**పలమనేరు, మేజర్‌న్యూస్:** గంగవరం మండలంలోని డ్రైవర్స్ కాలనీ నందు నివాసముంటున్న ప్రజలకు అల్పాహారంను సామాజిక సేవా కార్యకర్త మధుమోహన్ రావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వేసవికాలంలో ఎండలు విపరీతంగా ఉండడం వలన డ్రైవర్స్ కాలనీ ప్రజలకు అల్పాహారం తో పాటు వాటర్ బాటిల్లను అందించారు. తాను ఇంకను సహాయ సహకారాలు అందిస్తానన్నారు.



## ఎన్నికల్లో వైకాపాకి బుద్ధి చెబుదాం

**కోట, మేజర్‌న్యూస్:** వచ్చే ఎన్నికల్లో వైకాపాకి ఓటుతో బుద్ధి చెప్పాలని గూడూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి డాక్టర్ పాశం సునీల్ కుమార్ ను గెలిపించా లని తిరుపతి పార్లమెంట్ మైనా రిటీ సెల్ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్ కోరారు. కోట మండలం దళితవాడ, నార్త్ గిరి జన కాలనీ గ్రామాల్లో సోమవారం రాత్రి ఎన్ని కల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి ప్రచారంలో భాగంగా టిడిపి, బిజెపి నాయకులు కరపత్రాలను పంపిణీ చేశారు. టిడిపి అభ్యర్థి పాశం సునీల్ కుమార్‌ను, తిరుపతి పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్‌ను అత్యధిక మెజారిటీతో కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్, తిరుపతి పార్లమెంట్ బిసి సెల్ కార్యదర్శి తీగల సురేష్ బాబు, టిడిపి నాయకులు తూపిలి రాధాకృష్ణారెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు మానికల పవన్ కుమార్, జిల్లా కార్యదర్శి మద్రి పోలయ్య, మండల ఉపాధ్యక్షుడు మద్రి అనిల్, ఎంపీటీసీలు షేక్ షంషుద్దీన్, దారా సురేష్, నాయబ్ రసూల్, నౌషద్, బాబు, బిజెపి నాయకులు రమేష్ బాబు, వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## గంగ జాతరపై సమీక్ష

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నందు సోమవారం సాయంకాలం అన్ని రాజకీయ పార్టీ నాయకులు కలిసిసమావేశాన్ని నిర్వహించారు. పలువురు మాట్లాడుతూ మే ఆరవ తేదీ సాయంకాలం గంగ చాటు, మే 20వ తేదీ సోమవారం రాత్రి గంగమ్మ శిరస్సు ఊరేగింపు, మే 21వ తేదీ మంగళవారం అమ్మవారి నిజరూప దర్శనం, 22వ తేదీ బుధవారం అమ్మవారి జలధి కార్యక్రమం నిర్వహించబడునని గ్రామంలో ఉన్న పెద్దలు రాజకీయ పార్టీలకు అతీతులుగా అందరూ కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి మాజీ అధ్యక్షులు సుధాకర్, జనతా బజార్ అధ్యక్షులు ఆర్వీఎస్ బోస్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కిరణ్, మాజీ గంగమ్మ గుడి చైర్మన్ ఏకే మూర్తి, బలిజ సంఘం అధ్యక్షులు పిజెసి బాబు, రిటైర్డ్ ఎస్ఐ సుబ్రహ్మణ్యం, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ చెంగారెడ్డి, మాజీ గంగమ్మ గుడి చైర్మన్ రూపేష్, గంగమ్మ గుడి చైర్మన్ నరేష్, భాస్కర్ యాదవ్, లక్ష్మీపతి యాదవ్, జగ్గా, కోటి, అమ్ములు, నరసింహులు, శ్రీధర్, సుదర్శన్ బాలాజీ, శీన, వెంకటరమణ, హేమంత్, ప్రసాద్ రెడ్డి,మంజునాథ్, జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.



## పింఛన్లకు సచివాలయాలకు వెళ్లనక్కర్లేదు : ఎంపీడీవో

**కోట, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని వివిధ కేటగిరీలలో 7179 మందికి సామాజిక పింఛన్లను పంపిణీ చేయాల్సి ఉందని సోమవారం కోట మండల ఎంపీడీవో శంకరయ్య పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. మే నెల ఒకటో తేదీన లబ్ధిదారులు ఎవరు ఆయా ప్రాంతాల్లోని గ్రామ సచివాలయాలకు వెళ్లకుండానే పంపిణీకి ఏర్పాట్లు చేసినట్లు ఎంపీ డీవో తెలిపారు. దివ్యాంగులు,తీవ్ర అనారోగ్యంతో ఉన్నవారు, మంచానికే పరిమితమైన వారికి ఇంటి వద్దనే పింఛన్లు అందజేస్తామన్నారు. మిగతా కేటగిరీల వారికి బ్యాంకు ఖాతాలో డిబిటిల ద్వారా నేరుగా జమ చేస్తామని తెలిపారు. పించను బ్యాంకు ఖాతాలకు జమకాకుంటే అలాంటి వారిని గుర్తించి మే నెల మూడవ తేదీన ఇంటి వద్దకే వెళ్లి అందజేస్తామని తెలిపారు.



## జగన్‌ను గెలిపించుకోవాలసిన బాధ్యత ఎస్సీలపై ఉంది

**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** వరదయ్యపాలెం మండలం వైసీపీ ఎస్సిసెల్ సమావేశమునకు వైసీపీ రాష్ట్ర ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి కల్లూరి చెంగయ్య హాజరయ్యారు. మండలంలోని ఎస్సి నాయకులు పలువురు, పలు సమస్యలపై చర్చించారు.జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయితేనే ఎస్సిలు అభివృద్ధి చెందుతారని కల్లూరు చెంగయ్య అన్నారు. వేసే ప్రతి ఓటు మన బ్రతుకులు నిర్ణయిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైసీపీ కార్యవర్గ సభ్యులు, ముఖ్య నాయకులు, పలువురు ఎస్సి సర్పచులు, మండల ఎస్సి నాయకులు పాల్గొన్నారు.



## ఎన్‌డిఎ కూటమి అభ్యర్థులను గెలిపించండి : సుధాకర్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఎన్‌డిఎ కూటమి తిరుపతి ఎంపి అభ్యర్థి వెలగపల్లి వరప్రసాద్ రావు, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డిని గెలిపించాలని మొగిలిరేకులు, చక్రవాకం టివి సీరియల్స్ నిర్మాత పల్లమాల సుధాకర్ ఎన్నికలు ప్రచారం నిర్వహించారు. అందులో భాగంగా రేణిగుంట మండలానికి చెందిన కాపు నేత, రైస్ అసోసియేషన్ అధినేత రామకృష్ణని కలిసి ఎన్‌డిఎ కూటమికి శ్రీకాళహస్తి ఎమ్మెల్యేఅభ్యర్థి బొజ్జల వెంకట సుదీర్ రెడ్డిని, ఎంపీ అభ్యర్థి వరప్రసాద్ కి మద్దతుగా నిలిచి గెలిపించాలని పల్లమాల సుధాకర్ కోరారు. ఈ కార్యక్రమంలో పల్లమాల శశాంక్, బీజే ప్రసాద్, కులదీప్ పాల్గొన్నారు.



## వైసిపి పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలంతా సిద్ధం

**గూడూరు, మేజర్‌న్యూస్:** ఒక్క ఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్ ప్రజలను నమ్మించి మోసగించడంలో సిద్ధహస్తుడనే విషయం ప్రజలంతా గ్రహించారని, జరగబోయే ఎన్నికల్లో వైసిపిని ఇంటికి పంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావు అన్నారు. చిట్టమూరు మండలంలోని ఆర్వపాలెంలో ఎన్డీఏ అభ్యర్థుల విజయం కోరుతూ జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికీ కరపత్రాలను పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలకే దిక్కు లేదని, కొత్తగా హామీలు ఇవ్వడం సిగ్గు చేటన్నారు. వైసిపి పాలనలో అభివృద్ధి శూన్యమని రాష్ట్రం సంక్షేమం కోసం ఎన్డీఏ కూటమి అవసరం ఎంతైనా ఉందన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో తిరుపతి ఎంపీ అభ్యర్థి వెలగపల్లి వరప్రసాద్ రావు కు కమలం గుర్తు పై, గూడూరు నియోజకవర్గ అభ్యర్థి పాశం సునీల్ కుమార్‌కు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ, కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు దువ్వూరు శరత్ చంద్ర రెడ్డి, జనసేన నాయకులు క్రాంతి, అక్బర్, వేణు, పవన్, గోపాల్, రాము యుగంధర్ రెడ్డి, మునిబాబు పాల్గొన్నారు.



## 101 ఎర్రచందనం దుంగలు పట్టివేత

**స్మగ్లర్ తోపాటు లారీ మోటార్ సైకిల్ స్వాధీనం**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కడప ఫారెస్ట్ డివిజన్ లోని పోరుమామిళ్ల అటవీ ప్రాంతంలో 101 ఎర్రచందనం దుంగలు, ఒక మినీ లారీ, రెండు మోటార్ సైకిల్ స్వాధీనంతో పాటు ఎర్ర చందనం స్మగ్లర్‌ను అరెస్టు చేసినట్లు టాస్క్ ఫోర్స్ ఎస్పీ పి.శ్రీనివాస్ తెలిపారు. సోమవారం టాస్క్ ఫోర్స్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన కేసు వివరాలను వెల్లడించారు. తమకు అందిన సమాచారం మేరకు ఆదివారం డీఎస్పీ చెంచుబాబు ఆధ్వర్యంలో ఆర్ఐ చిరంజీవి ఆర్ఎస్ఐలు మురళీధర్ రెడ్డి, నరేష్ వారి టీం కడప జిల్లా అడవి ప్రాంతం పోరమామిళ్ల రేంజ్ మల్లేపల్లి సెక్షన్ ఇటుకులపల్లి అటవీ పరిధిలో చందనాల బోరు నుంచి కూంబింగ్ చేపట్టినట్లు చెప్పారు. అక్కడ ఎర్ర బావి చెరువు వద్ద ఎర్రచందనం దొంగలను రవాణా చేయడానికి సిద్ధంగా ఉంచిన మినీ లారీని కనుగొనడంతో ఆ ప్రాంతాన్ని టాస్క్ ఫోర్స్ సిబ్బంది చుట్టుముట్టారు. అయితే అక్కడ ఉన్న స్మగ్లర్లలో కొందరు పారిపోగా ఒకరిని పట్టుకోగలిగారు. అతనిని కడప జిల్లా ముదిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కోమి రోలు అంకయ్య (39) గా గుర్తించారు. ఆ ప్రాంతంలో 101 ఎర్రచందనం దొంగలతోపాటు టాటా గూడ్స్ క్యారియర్, రెండు మోటార్ సైకిలను స్వాధీనం చేసుకున్నారు. ఎర్రచందనం దొంగలు 2959 కిలోల బరువు ఉన్నట్టు తెలిపారు. స్వాధీనం చేసుకున్న సొత్తు విలువ మొత్తం సుమారు కోటి రూపాయలు వరకు ఉండవచ్చునని తెలియజేశారు. పారిపోయిన వారికోసం గాలింపు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డిఎస్పి చెంచురాజు ఏఎస్పి జె శ్రీనివాస్, ఆర్ ఐ లు చిరంజీవి, సురేష్ కుమార్ రెడ్డి, సీఐ సురేష్ కుమార్ ఆర్ఎస్ఐలు మురళీధర్ రెడ్డి వినోద్ కుమార్ రెడ్డి ఎస్సై రఫీ పాల్గొన్నారు. ఈ ఆపరేషన్‌లో పాల్గొన్న సిబ్బందిన ఎస్పీపి శ్రీనివాస్ రివార్డులతో సత్కరించారు.



## హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక చేయూత

**ఇలియాస్ కుటుంబ సభ్యులకు లక్ష 90 వేలు చెక్కులు అందజేత : జిల్లా ఎస్పీ**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తడ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తుఅనారోగ్య కారణంగా విధి నిర్వహణలో మృతిచెందిన హెడ్ కానిస్టేబుల్ షేక్ ఇలియాస్ కుటుంబానికి జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అడిషనల్ కార్పస్ ఫండ్ లక్ష రూపాయలు, విడో ఫండ్ 50 జిల్లా ఎస్పీ మంజూరు చేశారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో సంబంధిత 1,50,000 చెక్కులను జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ కానిస్టేబుల్ సతీమణి షేక్ గౌస్ ఉన్నిసా బేగం కు అందజేశారు. అలాగే జిల్లాలో విధులు నిర్వహిస్తున్న హోంగార్డులు ఏం దిలీప్ కుమార్, ఎస్ నేతాజీ, డి పావని, టి అనిల్ కుమార్ వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక చేతులు అందిస్తూ ఒక్కొక్కరికి 10వేల రూపాయలు నలుగురికి 40 వేల రూపాయలు చెక్కులను జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి పరిపాలన వెంకటరావు, హోంగార్డ్స్ డిఎస్పి చిరంజీవి, ఇలియాస్ కుటుంబ సభ్యులు హోంగార్డులు పాల్గొన్నారు.



## పింఛన్ డబ్బులు బ్యాంకు ఖాతాలలో జమ

**- కమిషనర్ ఎం.రమేష్ బాబు**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్ లో ఎన్నికల కమిషన్ పంచాయత్ రాజ్ డిపార్ట్మెంట్ వారు మే నెల ఒకటో తేదీ పింఛన్ పంపిణీ విధానంలో కొన్ని మార్పులు చేసినట్లు ఉత్తర్వులు ఇచ్చారు. దీనికి సంబందించి క్రింది సూచనలను ఇవ్వడం జరిగింది. అని శ్రీకాళహస్తి మున్సిపాలిటీ కమిషనర్ ఎం రమేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున రాబోవు రెండు నెలలకు పింఛను పంపిణి రెండు పద్దతులలో చేయటం జరుగుతుంది. కొందరు పెన్షన్ దారులకు పింఛను నగదును డిబిటి ద్వారా నేరుగా వారి బ్యాంక్ అకౌంట్స్‌కు జమ చేయుట జరుగుతుంది. మిగిలిన వారికి సచివాలయ సిబ్బంది ద్వారా డోర్ టు డోర్ పద్దతిలో వారి ఇంటికి వెళ్లి నగదును ఇవ్వటం జరుగును. దాదాపు 75 శాతం మందికి వారి వారి అకౌంట్లకి పెన్షన్ బదిలీ చేయబడును. మిగిలిన 25 శాతం పెన్షనర్‌లకు డోర్ టు డోర్ పెన్షన్ పంపిణీ చేయబడును. ఎవరికి బ్యాంక్ అకౌంట్ కి జమ చేయబడుతుంది, ఎవరికి డోర్ టు డోర్ పంపిణీ చేయబడుతుంది అనే వివరాలు అందుబాటులో ఉంచడం జరుగుతుంది. బ్యాంకు ఖాతాలకు జమ చేయబడిన మొత్తాలలో రిజెక్ట్ అయిన వాటికి మళ్లీ డోర్ టు డోర్ పంపిణీ చేయడం జరుగుతుంది.ఏ ఒక్క పెన్షనర్ కూడా సచివాలయానికి పెన్షన్ కొరకు రావలసిన అవసరం లేదు. శ్రీకాళహస్తి పురపాలక సంఘంలో మొత్తం 8406 మంది పింఛను దారులకు గానూ 6159 మందికి నగదు డి బి ట ద్వారా నేరుగా వారి బ్యాంక్ అకౌంట్స్ కు జమ చేయుట జరుగుతుంది. మిగిలిన 2247మందికి సచివాలయ సిబ్బంది ద్వారా డోర్ టు డోర్ పద్దతిలో వారి ఇంటికి వెళ్లి నగదును ఇవ్వటం జరుగును. ఈ సమాచారాన్ని ముందస్తుగా సచివాలయం సిబ్బంది ద్వారా సంబంధిత పెన్షన్ దారులకు తెలియజేయడం జరిగింది.



## నన్ను గెలిపిస్తే మీకు, మీ కుటుంబానికి అండగా ఉంటా

**వాకాడు, మేజర్‌న్యూస్:** తనను గెలిపిస్తే గూడూరు నియోజకవర్గానికి అండగా ఉంటానని గూడూరు అసెంబ్లీ వైసీపీ అభ్యర్థి మేరిగ మురళీధర్ ప్రజలకు హామీ ఇచ్చారు.వాకాడు మండలంలో సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఐదు సంవత్సరాలలో పార్టీకి ద్రోహం జరిగిందని, పెద్దలంటే గౌరవం ఉందని, ప్రజలు నన్ను ఆశీర్వదించండి ఇచ్చిన మాట నిలబెట్టుకుంటానన్నారు. మీలో ఒకరిగా ఉంటానన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి సి యం అయ్యాక దేశంలో ఏ రాష్ట్రంలో లేని విదంగానవరత్నాలుతో పాటు పలు సంక్షేమ పథకాలు అమలు చేసారన్నారు.చంద్రబాబు రాష్ట్రానికి ఏమి చేయలేదని వైసీపీ అభ్యర్థి మేరిగ మురళీధర్ తెలిపారు.14 సంవత్సరాలుగా ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు ఈ రాష్ట్రానికి ఏమీ చేయలేదని మురళీధర్ అన్నారు. వాకాడు మండలంలోని కొండాపురం కాశిపురం, నెల్లిపూడి,కాశీపురం, కల్లూరు ముట్టెంబాక తదితర గ్రామాల్లో సోమవారం వైసీపీ అభ్యర్థి మేరిగ మురళీధర్ రోడ్ షో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రచారం లో భాగంగా కొండాపురం ప్రజలకు ముందుగా ధన్యవాదములు తీయజేశారు. అదే విదంగా మండలంలోని జంగ్రపేట, కాశీవ్రరం, నెల్లిపూడి, నిద్ధిగుంట పాలెం, కల్లూరు, ముట్టెంబాక గ్రామాల్లో మేరిగ మురళి రోడ్ షో లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో వైసీపీ నాయకులు ఏనుగు సుధాకర్ నాయుడు, కొడవలూరు దామోదర్ రెడ్డి,దువ్వూరు భాస్కర్ రెడ్డి,వేమారెడ్డి రవి శేఖర్,నెల్లిపూడి ఉప సర్పంచ్ అట్ల శ్రీహరి,నెల్లిపూడి మాజీ ఎంపీటీసీ సభ్యులు బందిలి వెంకటయ్య, అనిల్ రెడ్డి, కళ్యాణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## ఎలుకల మందు తిని వ్యక్తికి అస్వస్థత

**కోట, మేజర్‌న్యూస్:** కోట మండల పరిధిలోని గోవిందపల్లి గ్రామానికి చెందిన బాలసుబ్రమణ్యం సోమవారం ఎలుకల మందు తిని అస్వస్థతకు గురయ్యాడు. వెంటనే కోట ప్రభుత్వాసుపత్రికి తరలించగా సీరియస్ గా ఉండడంతో వైద్యులు గూడూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు.కుటుంబ కలహాలతో ఎలుకల మందు తిన్నట్లు గ్రామస్తులు తెలిపారు.

## వరప్రసాద్ ఎస్సీ నా.. బీసీ సీనా...?

**- తేల్చే వారెవరూ...!**
**- కేంద్ర, రాష్ట్ర, కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారుల.. తిరుపతి జిల్లా ఎస్పీ నా ... చివరికి కోర్టేనా ...!**
**- లక్ష కరపత్రాల ద్వారా ఇంటింటికి పంపిణీకి రంగం సిద్ధం**
**- వరప్రసాద్ వలన దళితులకు అన్యాయం జరిగిందంటున్న దళిత సంఘాల నేతలు**



తిరుపతి మేజర్ న్యూస్ : తిరుపతి మాజీ ఎంపీ, గూడూరు ఎమ్మెల్యే, ప్రస్తుత తిరుపతి ఉమ్మడి బిజెపి ఎంపీ అభ్యర్థి వరప్రసాద్ పై దళిత సంఘాల నేతలు విరుచుకుపడ్డారు. దీంట్లో భాగంగా సోమవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దళిత సంఘాల నేతలు దుగ్గాని జయరాం, ప్రదీప్ లు వరప్రసాద్ పై సంచలన వ్యాఖ్యలు చేశారు. అసలు వరప్రసాద్ ఎస్సీ కాదని క్రిస్టియన్ మతానికి చెందిన వాడని 12వ తరగతిలోని అతని హిందూ కాదని క్రిస్టియన్ బిసిసి కులానికి చెందిన వాడని సర్టిఫికెట్లు ఉన్నాయని తెలిపారు. అయితే ఐఏఎస్ హోదాలో ఆయన బిసిసి సర్టిఫికెట్ ని ఎస్సి గా మార్చుకొని 2014 ఎన్నికల్లో వైసీపీ పార్టీ తరఫున తిరుపతి ఎంపీ అభ్యర్థిగా, అలాగే 2019 ఎన్నికల్లో గూడూరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా అప్పటి రిటర్నింగ్ ఎన్నికల అధికారులకు నామినేషన్ లు దాఖలు చేశారు. దీనిపై అప్పట్లోనే రిటైర్డ్ పోలీస్ అధికారి స్వర్గీయ కారుమంచి జయరాం అప్పటి కేంద్ర రాష్ట్ర జిల్లా ఎన్నికల అధికారులకు కలెక్టర్ కి ఎస్పీలకు ఫిర్యాదు చేశారు. అంతేకాకుండా ఆర్టిఏ ప్రకారం అసలు వరప్రసాద్ ఏ కులానికి చెందినవాడు అనే విషయాన్ని తెలపాలని అనేక వినతి పత్రాల ద్వారా విజ్ఞప్తులు చేశాడు. కానీ ఫలితం లేకుండా పోయింది. దీంతో ఆయన హైకోర్టులో వరప్రసాద్‌పై రిట్ వేశాడు. అయితే ఈమధ్య నాలుగు రోజుల క్రితం ఆయన అనారోగ్య కారణంగా మృతి చెందాడు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో తిరిగి వరప్రసాద్ తిరుపతి ఉమ్మడి బిజెపి ఎంపీ అభ్యర్థిగా ప్రస్తుత రిటర్నింగ్ పార్లమెంట్ అధికారికి నామినేషన్ దాఖలు చేశారు. అయితే ఈ నామినేషన్ను తిరస్కరించి ఆయనపై తగు చర్యలు తీసుకుని దళిత సంఘాలకు న్యాయం చేయాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ తిరుపతి జిల్లా ఎస్పీకి దళిత సంఘాల నేతలు పెద్ద సంఖ్యలో హాజరై ఫిర్యాదు చేశారు. రెండు మూడు రోజుల్లో అతనిపై హైకోర్టుకు వెళ్లే అవకాశం కనిపిస్తుంది. అంతేకాకుండా లక్ష కరపత్రాలను ముద్రించి వరప్రసాద్ ఎస్సీ కాదు క్రిస్టియన్ కులానికి చెందిన వాడు. అతనికి బీసీసీ సర్టిఫికెట్ ఉంది. దీనివల్ల దళిత సంఘాలకు దక్కాల్సిన హక్కులను వరప్రసాద్ కాల రాసాడని ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే సంబంధిత కేంద్ర రాష్ట్ర జిల్లా ఎన్నికల అధికారులు జిల్లా కలెక్టర్ తిరుపతి జిల్లా ఎస్పీ వెంటనే స్పందించి ఫేక్ సర్టిఫికెట్ ద్వారా తిరుపతి పార్లమెంట్ ఉమ్మడి బిజెపి అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన వరప్రసాద్ పై తగు చర్యలు తీసుకొని అతని నామినేషన్ పత్రాన్ని తిరస్కరించాలని వారు డిమాండ్ చేశారు. దీనిపై సంబంధిత ఎన్నికల అధికారులు ఏ విధంగా స్పందిస్తారో లేకుంటే కోర్టులో ఎవరికి న్యాయం జరుగుతుందో కొద్ది రోజు లు వేచి చూడాల్సిందే. తప్పుడు కుల ధృవీకరణ పత్రం తన jurisdiction పరిధి దాటి జారీ చేసిన గూడూరు అర్బన్ మండల తహసిల్దారు పై కూడా క్రిమినల్ చర్యలు తీసుకోవాల్సిందిగా నాయకులు డిమాండ్ చేశారు.

# 1 నుంచి ఇంటి వద్దకే పింఛన్

## : కమిషనర్ అదితి సింగ్



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** మే 1 నుంచి ఫించన్ బట్వాడా చేయడానికి కొన్ని సూచనలు జారీ చేస్తూ వృద్ధాప్యం వలన మంచానికే పరిమితమైన, దివ్యాంగులు, డయాలసిస్, తలసేమియా పింఛన్ దారులు 5215 మందికి సచివాలయ సిబ్బంది ద్వారా ఇంటి వద్దకే పింఛన్ అందజేస్తామని నగరపాలక సంస్థ కమిషనర్ అదితిసింగ్ తెలిపారు. అలాగే మిగిలిన 14, 242 మంది ఫించన్‌దారులకు వారి ఆధార్ నెంబర్‌కు అనుసంధానం అయిన ఖాతాకు జమ చేస్తామన్నారు. కావున పింఛన్ దారులు ఈ విషయాన్ని గమనించి సచివాలయం వద్దకి ఎవరు వెళ్ళరాదని, ఒకవేళ పింఛనుదారు బ్యాంకు ఖాతాకు జమ కానీ ఎడల సంబంధిత సచివాలయం సిబ్బంది2, 3 తేదీలలో ఇంటి వద్దకే వచ్చి పింఛన్ అందజేస్తారని కమిషనర్ సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

### తనయుడి కోసం తండ్రి పాట్లు...

# గెలుపునకు భూమన టీటీడీ నిధుల దారి మళ్లింపు!

- మంగళవారం స్థానికులకు శ్రీవారి దర్శనం పునరుద్దిస్తాం
- ఎన్డీఏ కూటమి అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రానున్న ఎన్నికలలో వైసిపి గెలుపే లక్ష్యంగా కరుణాకర్ రెడ్డి తన కొడుకు కోసం అభివృద్ధి పేరుతో టిటిడి నిధులను దారి మళ్లించారని తెలుగుదేశం, బిజెపి బలపరుస్తున్న జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు ఆరోపించారు. దర్శనాల పేరుతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు భక్తులను దోచుకుంటున్నారని విమర్శించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దర్శన భాగ్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ప్రచారంలో భాగంగా సోమవారం తిరుమల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాజు యాదవ్ ఆధ్వర్యంలో బాలాజీ నగర్‌లో తెలుగుదేశం బిజెపి జనసేన నాయకులతో కలిసి ఆరణి శ్రీనివాసులు ఇంటింటా ప్రచారాన్ని న్ని చేపట్టారు. ఆరణి శ్రీనివాసులు మీడియాతో మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో తిరుమల పవిత్రతను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తూ అప్రదిష్టపాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. నిబంధలనకు విరుద్ధంగా టిటిడి నిధులను తిరుపతి అభివృద్ధి పేరుతో ఛైర్మన్ గా ఉన్న కరుణాకర్ రెడ్డి నిధులు మళ్లించారని ఆరోపించారు. కమిషన్ డబ్బు...దొంగ ఓట్లతో గెలవాలని తన కొడుకును గెలిపించుకునేందుకు భూమన ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటు కాగానే తిరుపతి, తిరుమలవాసులకు ప్రతి మంగళవారం దర్శనాన్ని పునరుద్దరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రి పనబాక లక్ష్మీ, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, నరసింహాయాదవ్, మందలపు మోహన్‌రావు, జెబి శ్రీనివాసు, డా.కోడూరు బాలసుబ్రమణ్యం, వూకా విజయ్‌కుమార్, శ్రీధర్ వర్మ, కందాటి సురేష్, వట్టికుంట శంకర్ నారాయణ, సెక్రటరీ శివ షణ్ముగం, రాజు, దేవ, ఆనంద్, ట్యాక్సీ యూనియన్ వైస్ ప్రెస్ డెంట్ బాబు పాల్గొన్నారు.



బాలాజీ నగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న ఎన్డీఏ కూటమి నేతలు

# వైకాపా పాలనలో మా గ్రామంలో అభివృద్ధి శూన్యం : టీడీపీకే ఓటేస్తాం

- మా గ్రామాల్లో మౌలిక వసతులు, ఉపాధి అవకాశాలు కల్పించండి
- చెర్లోపల్లి గ్రామ పంచాయతీ ప్రజల ఆవేదన

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ఐదేళ్ళ వైసిపి పాలనలో మా గ్రామాల్లో అభివృద్దే జరగ లేదని చెర్లోపల్లి గ్రామ పంచాయతీలోని ప్రజలు ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ సమక్షంలో అవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం రూరల్ మండలంలోని చెర్లోపల్లి గ్రామ పంచాయతీ లోని కొత్తూరు, కొత్తూరు ఎస్సీ ఎస్టీ కాలనీలు, వేంగారెడ్డిపల్లి, లక్ష్మీపురం, నడింపల్లి, కమ్మపల్లి, కమ్మపల్లి హరిజనవాడ, మిట్ట ఇండ్లు, ఎన్టీయార్ కాలనీ, అడిగనూరు, ఏనుగుంట్లపల్లి, ఏనుగుంట్లపల్లి ఏస్ టి కాలనీలలో ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్, జిల్లా అధ్యక్షుడు సి ఆర్ రాజన్, ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, మాజీ ఎంపీ దుర్గా రామకృష్ణ, జనసేన నేతలు దయారాం, పుష్ప, బీజేపీ ప్రధాన కార్యదర్శి అట్లూరి శ్రీనివాసులు, ఉమ్మడి పార్టీల నేతలతో కలిసి ప్రజాగళం – ఇంటింటా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా గ్రామంలో ప్రజలు టిడిపికి ఓట్లు వేసి గెలిపిస్తామని, తమ గ్రామాల్లో మౌలిక వసతులు, ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని విన్నవించారు. ప్రజలకు కరపత్రాలను అందించి తెలుగుదేశం పార్టీ అధికారం లోకి రాగానే అందించే సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ఉమ్మడి ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులకు ఓట్లేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి మాజీ ఉపాధ్యక్షుడు చంద్ర ప్రకాష్, కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, తెలుగు రైతు నియోజకవర్గ అధ్యక్షుడు దేవరాజులు నాయుడు, మండల అధ్యక్షుడు శశికర్ బాబు, ప్రధాన కార్యదర్శి రఘు, మాజీ మండల అధ్యక్షుడు జయచంద్ర నాయుడు, ఉమ్మడి పార్టీల ముఖ్య నాయకులు కాంద్ర రమేష్ నాయుడు, ఆనంద నాయుడు, పరందామ నాయుడు, భాను, వంశీకృష్ణ, రాజా, బాబు, సతీష్, దిలీప్, రమేష్, బాలకృష్ణ నాయుడు, అంజలి, వినాయకం, బుజ్జి, కృష్ణమ నాయుడు, గణపతి నాయుడు, గుణ, కుబేంద్ర, యదుభూషణ్, వన్నియ కుల క్షత్రియ సంఘం నాయకులు విజయ కుమార్, ఆర్మగం, ఉదయ, దేవ, ఉమ్మడి పార్టీల కార్యకర్తలు, మహిళలు, ప్రజలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



టీడీపీ మద్దతు ఇస్తున్నట్లు తెలుపుతున్న చెర్లోపల్లి పరిసర గ్రామ ప్రజలు

# మద్యం అమ్మకాలపై పర్యవేక్షణ ఉండాలి

– జిల్లా సేబ్ అదనపు ఎస్పీ రాజేంద్ర



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా సేబ్ అదనపు ఎస్పీ రాజేంద్ర

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా పరిధిలో మద్యం అమ్మకాలపై, అక్రమ మద్యంపై సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ హద్దు మీరు ప్రవర్తిస్తే చర్యలు తీసుకొని కట్టడి చేయాలని జిల్లా సేబ్ అదనపు ఎస్పీ రాజేంద్ర అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా ఎస్ప కృష్ణ కాంత్ పటేల్ ఆదేశాల మేరకు జిల్లా సెబ్ అదనపు ఎస్పీ రాజేంద్ర క పోలీసు అతిథిగృహం సమావేశ మందిరంలో జిల్లా సెబ్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి, వారి పనితీరును సమీక్షించి, ఎన్నికలలో అనుసరించాల్సిన సమిష్టి కార్యాచరణను దిశా నిర్దేశం చేశారు. జిల్లా సేబ్ అదనపు ఎస్పీ రాజేంద్ర మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా లైసెన్స్ పొందిన మద్యం విక్రయదారులను తరచుగా తనిఖీలు చేస్తూ, నిబంధనలకు విరుద్ధంగా అనధికార వ్యక్తులకు మద్యం విక్రయించకుండా నిరోధించాలన్నారు. బార్‌లలో అక్రమాల నియంత్రణకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలి, తరచుగా ఎక్సైజ్ సీఐలు మద్యం దుకాణాలు, బార్లలో పెద్ద మొత్తంలో మద్యం అమ్మకాలు సమయ ఉల్లంఘనలు జరగకుండా తరచుగా తనిఖీలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ మద్యం దుకాణాలలో అక్రమాలకు పాల్పడిన 17 మంది సూపర్ వైజర్లును సేల్స్‌మెన్‌లను విధుల నుంచి తొలగించామన్నారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో ఎలాంటి అవకతవకలు, అక్రమాలు జరగకుండా సమర్థవంతంగా పనిచేసి ఎన్నికలను విజయవంతం చేయాలని ఈ సమావేశంలో జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి జానకిరామ్, ఓజిలి ఐ ఎం ఎఫ్ ఎల్ డిపో మేనేజర్ సత్యనారాయణ బాబు, ఎన్ఫోర్స్మెంట్ సూపర్డెంట్ శ్రీనివాస్, జిల్లా లోని సెబ్, ఎక్సైజ్ అధికారులు పాల్గొన్నారు.

# పక్కాగా సామాజిక పింఛన్ల పంపిణీ

## - నగర కమిషనర్ డా. జె అరుణ

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్ న్యూస్:** నగర పాలక పరిధిలో మే నెలకి సంబంధించి సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పక్కాగా పంపిణీ చేయాలని, ఇందుకోసం వార్డు సచివాలయం స్థాయిలో యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని నగర కమిషనర్ డా. జె అరుణ చెప్పారు. సామాజిక పింఛన్ల పంపిణీ, ప్రభుత్వం జారీ చేసిన నూతన మార్గదర్శకాలపై సోమవారం నగరపాలక కార్యాలయంలో మెప్మా అధికారులతో, వీడియో సమావేశం ద్వారా వార్డు అడ్మిన్, వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వ నూతన మార్గదర్శకాల ప్రకారం సామాజిక పెన్షన్లను డైరెక్ట్ బెనిఫిషరీ ట్రాన్ఫర్ (డీబీటీ) ద్వారా, డోర్ టు డోర్ ద్వారా పంపిణీ చేయాలన్నారు. నగరపాలక పరిధిలో మొత్తం 16,627 పెన్షన్లు ఉండగా ఇందులో 11,587 పింఛన్లు డీబీటీ ద్వారా, 5,040 పింఛన్లు డోర్ టు డోర్ అందించనున్నట– నగర కమిషనర్ తెలిపారు. ఎవరెవరికి ఏ విధానంలో పంపిణీ చేయాలనే జాబితా క్లస్టర్ వారీగా ఉందని, ఈ జాబితా ప్రకారం లబ్ధిదారులకు కాల్ చేసి వివరాలు తెలియజేసి వారు ఎలాంటి ఆందోళన లేకుండా పింఛన్లు పొందేలా చూడాలన్నారు. సచివాలయల్లో పింఛన్ల జాబితాను ప్రదర్శించాలన్నారు. డీబీటీ విధానంలో ఎవరికైనా బ్యాంకులో పింఛన్ సొమ్ములు జమకానిపక్షంలో వారికి మరుసటి రోజు నిధులను డ్రా చేసి ఇంటి వద్ద పంపిణీ చేయాలన్నారు. బ్యాంకులో జమ అయిన సొమ్ములను ఎప్పుడైనా తీసుకునే అవకాశం ఉంటుందని, ఆన్లైన్లోనూ ట్రాన్సాక్షన్ చేసుకోవచ్చనే విషయాలను, లబ్ధిదారులు ఎండలో తగిన జాగ్రత్తలు తీసుకొనేలా అవగాహన కల్పించాలన్నారు. పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని పర్యవేక్షించడానికి ప్రతి 10 వార్డులకు ఒక సూపర్వైజర్ అధికారిని నియమించారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని చెప్పారు. కార్యక్రమంలో సీఎంఎం గోపి, సీవోలు పాల్గొన్నారు.



జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు

నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232

ఎన్.లక్ష్మీనారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకొస్తే రైతులందరికీ గిట్టుబాటు ధర



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులు పండించిన పంటలన్నిటికీ గిట్టుబాటు ధర కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దెయ్యాల రమేష్ కుమార్ అన్నారు. కార్వేటి నగర్ మండలం మిట్ట దళితవాడ, కృష్ణ సముద్రం గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం అభ్యర్థి రమేష్ కుమార్ వారి బృందంతో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో కేంద్రంలో అధికారంలోకి వస్తే రైతుల పండించిన పంటలన్నిటికీ 50 శాతం ఆధారంగా ఇవ్వడం జరిగినది రైతులకు సూచించారు. రైతులు పండించిన పంటను ప్రభుత్వమే కొనుగోలు చేసి గిట్టుబాటు ధర ఇస్తామన్నారు. చదువుకున్న ప్రతి విద్యార్థికి ఎల్ కె జీ నుండి పీజీ వరకు ఉచిత విద్య అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పోచారెడ్డి శివారెడ్డి, యుగంధర్ రాజు, గోవర్ధన్ రెడ్డి, తారా సింగ్, గౌతమ్ రాజు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్శిటీ పోటీలకు భాస్కర్ ఎంపిక

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** శ్రీ వేంకటేశ్వర యూనివర్శిటీ అంతర్ కళాశాలల సాఫ్ట్ బాల్ పోటీల్లో చక్కని ప్రతిభ కనబరచిన బిఏ తృతీ య సంవత్సరం చదువుతున్న భాస్కర్ ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్శిటీ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బాలసుబ్రమణ్యం ఆచ్చారి తెలియజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లడుతూ విద్యతో పాటు క్రీడల్లో పాల్గొని క్రీడా ప్రశంసా పత్రాలు పొంది వాటిద్వారా పై చదువుల్లో స్పోర్ట్స్ కోటా ద్వారా సీట్లు పొందవచ్చుని, ఉద్యోగాలు గానీ పొందవచ్చని తెలియ జేశారు, కళాశాల వ్యాయామ విద్యా అధ్యాపకులు ప్రసాద్ మాట్లాడుతూ సాఫ్ట్ బాల్ క్రీడలో ఎంపికైన భాస్కర్ బెంగళూర్ యూనివర్సిటీ, బెంగళూర్‌లో జరుగు భారత దేశ స్థాయిలో జరుగు టోర్నమెంట్ లో పాల్గొ నడం మన కళాశాలకు గర్వకారణమని తెలిపెను, ఈ సందర్భంగా అధ్యాపకులు డాక్టర్ లత, డాక్టర్ సుబ్బారావు, విద్యార్థులు క్రీడా కారుడిని అభినందించారు.




## నేడు చౌడేపల్లిలో గంగమ్మ జాతర

**చౌడేపల్లి, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని నడివీధి గంగమ్మ జాతర వైభవంగా నిర్వహించారు. మంగళవారం తెల్లవారుజామున గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ ఆచారం ప్రకారం ఆచార్యులు అమ్మవారిని ప్రతిష్ఠించి అనంతరం అమ్మవారికి ప్రత్యేక అలంకరణ నిర్వహిస్తారు. అనంతరం గ్రామోత్సవంగా జంతు బలిదానాల మధ్య అమ్మవారిని వేకువజామున ప్రతిష్ఠిస్తారు. పెద్ద ఎత్తున మహిళలు బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు నడివీధి గంగమ్మ తల్లి ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

## వైభవంగా శ్రీ లక్ష్మి నారాయణస్వామి వారి రథోత్సవం

**– ప్రధానఅర్చకులు నరసింహాచార్యులు కుటుంబసభ్యులచే విశేష పూజలు**



**శాంతిపురం, మేజర్ న్యూస్:** శాంతిపురం మండల పరిధిలోని కెనమాకులపల్లిలో వెలిసిన శ్రీ లక్ష్మి నారాయణ స్వామి వారి బ్రహ్మోత్సవములలో భాగంగా సోమవారం వైభవంగా శ్రీ లక్ష్మినారాయణస్వామిని రథంపై ఊరేగింప చేశారు. విశేష అలంకారాలతో కెనమాకులపల్లి గ్రామ పురవీధుల్లో భక్తులకు శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దర్శనమిచ్చారు. ఈ బ్రహ్మోత్సవాలలో భాగంగా జరిగిన రథోత్సవ కార్యక్రమాన్ని ఆలయ ప్రధాన అర్చకులు నరసింహాచార్యుల వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాగా ఈ రథోత్సవ కార్యక్రమానికి చిత్తూరు జిల్లా ఎమ్మెల్సీ కె ఆర్ జె భరత్ వారి సతీమణి దుర్గ విచ్చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఆలయ అర్చకులు నారాయణాచార్యులు, రామాచార్యులు, కెనమాకులపల్లి సర్పంచ్ ఏవి జయరాం జిల్లా సెక్రెటరీ వినోద్ కుమార్ ఎంపీపీ వసుంధర కోదండ రెడ్డి, పలువురు నాయకులు భక్తాదులు పాల్గొన్నారు.

## జీడి నెల్లూరు ఎన్నికల బరిలో 11 మంది అభ్యర్థులు

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** 2024 సార్వత్రిక ఎన్నికలకు నామినేషన్ల ఉపసంహరణ గడువు సోమవారంతో ముగిసింది. దీంతో గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఎన్నికల బరిలో 11 మంది అభ్యర్థులు బరిలో నిలిచినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకట శివ తెలిపారు. థామస్ (టిడిపి), కృపా లక్ష్మి (వైసిపి), రమేష్ (కాంగ్రెస్), భాస్కర్ (బీఎస్పీ), గుణశేఖర్ (సమాజ్వాది పార్టీ), రామ్ రాజ్ (అఖిల భారతీయ జన సంఘ) లతోపాటు స్వతంత్ర అభ్యర్థులైన పద్మనాభం, కరుణ శ్రీ, దేవరాజ్, మధు, రాము లు ఉన్నారన్నారు. టిడిపి మద్దతుదారుడైన పచ్చికాపలం రవి తన నామినేషన్ను ఉపసంహరించుకోవడం జరిగిందని ఆర్వో తెలిపారు.

# కార్మిక దినోత్సవాన్ని జయప్రదం చేద్దాం



**తిరుపతి అర్బన్, మేజర్ న్యూస్:** ప్రపంచ కార్మికులారా ఏకంకండి అనే నినాదంతో కార్మిక వర్గ నాయకత్వంలో సమస్యల పరిష్కారానికై స్ఫూర్తిదాయకమైన మే డే ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాయపనేని హరికృష్ణ పిలుపునిచ్చారు. సోమవారం నారాయణపురంలోని ఐఎఫ్టియు కార్యాలయంలో "మే డే" నిర్వహణపై ముందస్తు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1886లో చికాగో నగరంలో పెట్టుబడిదారుల శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా, ఎనిమిది గంటల పని దినానికై కార్మికులు చేసిన పోరాటంలో ఎంతోమంది తమ ప్రాణాలను కోల్పోయారని వివరించారు. ఆనాటి వారి పోరాట ఫలితమే నేడు ప్రపంచవ్యాప్తంగా 8 గంటల పని విధానాన్ని పాలకులు అమలు చేస్తున్నారని చెప్పారు. అయితే నేడు కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలు,వారి ప్రయోజనాలు క్రమక్రమంగా అణచివేయబడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. శాశ్వత ఉద్యోగాలకు బదులు కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్ విధానాలను అమలులోకి తీసుకువచ్చి బహిరంగంగా శ్రమ దోపిడీకి పాల్పడుతున్నారని వీరికి పాలకులు అండగా నిలవడం దుర్మార్గమన్నారు. గౌరవ వేతనాలతో పాలకులే శ్రామికులను ముఖ్యంగా మహిళలను దోచుకుంటున్నారని వివరించారు. సెలవులు లేకుండా,నిర్ణీత పని వేళలు అమలు చేయకుండా వెట్టి చాకిరీ చేయించుకుంటూ కనీస వేతనం చట్టాన్ని అమలు చేయడం లేదని,దీనికి వ్యతిరేకంగా కార్మికులు ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చేందుకు సిద్ధమైందన్నారు. ఇంతటి దుర్మార్గమైన కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తూ నేడు తాము వారికి చేస్తున్న మేలు మరెవరు చేయడంలేదని చెప్పుకోవడం దుర్మార్గం, సిగ్గుచేటని అన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో అంగన్వాడి వర్కర్లు కనీస వేతనం,ఉద్యోగ భద్రత కోసం,కార్మిక చట్టాల అమలు కోసం 42 రోజులపాటు రాజీలేని పోరాటం చేశారన్నారు. ఆశ వర్కర్లు సైతం తీవ్రమైన సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలియజేశారు. రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా అన్ని రాజకీయ పార్టీలు కులాలు,మతాలు, ప్రాంతాల వారీగా ప్రజలను విభజించి తమ మేనిఫెస్టోలో వరాల జల్లులు కురిపించాయని తెలిపారు. అయితే కష్టపడి పని చేసే కార్మికులు,అంగన్వాడి, ఆశ,మధ్యాహ్నం భోజన కార్మికులకు రక్షణ కల్పించే హామీలు ఒకటి కూడా ఇవ్వకపోవడం వారి నిబద్ధతకు సిద్ధపడుతుందన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న అన్ని రాజకీయ పార్టీల కుయుక్తులను కార్మికులు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఐఎఫ్టియు సీనియర్ నాయకులు పి. వెంకటరత్నం మాట్లాడుతూ మేడే కార్మిక పోరాటాలకు స్ఫూర్తిదాయకమైందని చెప్పారు. తమ సమస్యలు పరిష్కారం కావాలంటే కార్మికులు ముందున్న ఏకైక మార్గం పోరాటేలేనని తెలియజేశారు. పాలకులు ఇచ్చే హామీలకు మోసపోవద్దని తమ జీవితాలను,పిల్లల భవిష్యత్తును వారికి అప్పగించవద్దన్నారు. చైతన్యవంతులుగా వ్యవహరించాలని ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఆశ వర్కర్స్ ఫెడరేషన్ తిరుపతి నగర అధ్యక్షురాలు పి.రాణి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నాయకురాళ్ళు సావిత్రి, శాంతి, కవిత, లక్ష్మి, ఆటో– మోటార్ వర్కర్స్ ఫెడరేషన్ తిరుపతి నగర కార్యదర్శి కుడం విజయకుమార్, ఐఎఫ్టీయు నాయకుడు మహేష్,హెూటల్ వర్కర్స్ యూనియన్ నాయకుడు దామోదర నాయుడు, పిఓడబ్ల్యు నాయకురాలు ఉష తదితరులు పాల్గొన్నారు.

## స్వతంత్ర అభ్యర్థిగా కార్వేటినగరం చెందిన ఉసురుపాటి పద్మనాభం



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** జీడీ నెల్లూరు నియోజకవర్గం స్వతంత్ర అభ్యర్థిగా ఉసురుపాటి పద్మనాభం అనే నేను పోటి చేస్తున్నాను. ఈ రోజు నేను కేవలం ఒక అభ్యర్థిగా మాత్రమే కాకుండా నీతి, నిజాయితీకి కట్టుబడి అందరికీ మంచి చెయ్యాలి, సేవ చేయాలి అనే దృఢ సంకల్పంతో మీ ముందుకు వచ్చాను. నేను జీడీ నెల్లూరు నియోజకవర్గం అభివృధికి, ఇక్కడి ప్రజలకి మంచి చెయ్యాలి అంటే... నాకు మీ ఆత్మీయత మరియు మీ మద్దతు అత్యంత ముఖ్యం. మీరు ఇచ్చే మద్దతుతో నేను నిస్వార్ధంగా మీ అందరి సహకారంతో జీడీ నెల్లూరు నియోజకవర్గ అభివృధికి శ్రీకారం చుట్టగలను. మీలో ప్రతి ఒక్కరి ఆశలు, కలలు మరియు ఆకాంక్షలకు ప్రాతినిధ్యం వహించే అవకాశం నాకు ఆ భగవంతుడు ఇచ్చినందుకు చాల సంతోషంగా ఉంది. ఈ ఎన్నికలు కేవలం అభ్యర్థిని ఎంపిక చేయడమే కాదు, ఇది మన జీడీ నెల్లూరు నియోజకవర్గం అభివృధి పథంలోముందుకు వెళ్లే మార్గాన్ని ఎంచుకోవడం గురించి కూడా జీడీ నెల్లూరు నియోజకవర్గం స్వతంత్ర అభ్యర్థిగా నా ఈ ప్రయత్నంలో చేరాలని నేను మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాను.

## కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే... రాష్ట్రానికి ప్రత్యేక హెూదా

**చంద్రగిరి, మెజర్ న్యూస్:** ప్రజలు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని ఆదరించి ఎన్నికల్లో గెలిపిస్తే ప్రత్యేక హెూదాను తీసుకొని వస్తామని చంద్రగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కె పి ఎస్ వాసు పేర్కొన్నారు. తిరుపతి జిల్లా చంద్రగిరి పట్టణంలోని ఆయన విస్తృత ప్రచారం నిర్వహించారు. బీడీ కాలనీలో ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలంటూ కరపత్రాలను అందజేశారు. కాంగ్రెస్ పార్టీ ఓటు వేసి ఆదరిస్తే విభజన హామీలను తప్పక అమలు చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ కె పి ఎస్ వాసు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి మహిళకు ప్రతినెల రూ. 8,833 అందజేస్తామని చెప్పారు. అదేవిధంగా రైతులకు రుణమాఫీ 50% చేస్తామని తెలిపారు. ఎల్కేజీ నుంచి పీజీ వరకు అందరికీ ఉచిత విద్యను అందిస్తామని పేర్కొన్నారు. అర్హులైన వారికి గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీని ఆదరించి రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేస్తామని ఆయన వివరించారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.





## పలు నిర్ణయాలకు సెనేట్ ఆమోదం : వీసీ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో సోమవారం ఎస్వియూ ఉపకులపతి ఆచార్య వి శ్రీకాంత్ రెడ్డి అధ్యక్షత జరిగిన అకాడమిక్ సెనేట్ సమావేశంలో విద్యాపరమైన పలు నిర్ణయాలకు ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ 2022- 23 విశ్వవిద్యాలయ సంవత్సర నివేదికకు సెనేట్ ఆమోదం తెలిపింది. అలాగే 2024-25 ఓటాన్ అకౌంట్ బడ్జెట్ కు, నూతన విద్యావిధానంలో భాగంగా యస్వీయూ పరిధిలో నిర్వహించబోవు పలు నూతన కోర్సులకు, పి.జి. కోర్సులకు సంబంధించిన సిలబస్ నూతన విద్యావిధానం ప్రకారం పలు మార్పులు చేయడానికి సెనేట్ ఆమోదించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్వీయూ పాలకమండలి సభ్యులు ఆచార్య సుగుణమ్మ, ఆచార్య పద్మనాభం, ఆచార్య సుమకిరణ్ , డా. సురేంద్రనాథ్ రెడ్డి, నారాయణ బాబు, రిజిస్ట్రార్ ఆచార్య మహమ్మద్ హుస్సేన్, ఆచార్య యం యం నాయుడు, సెనేట్ మెంబర్లు, డీన్ ఫాకల్టీలు పాల్గొన్నారు.

# జగన్ కే మా మద్దతు : షేక్ సయ్యద్ బాజీ


సమావేశంలో మాట్లాడుతున్న షేక్ సయ్యద్ బాజీ

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా నూర్ భాషా దూదేకుల కులానికి అండగా నిలుస్తూ తమను అన్ని విధాలుగా ఆదరిస్తున్న తమ సమస్య పరిష్కారానికి జీవో నెంబర్ 20 విడుదల చేసిన సీఎం జగన్‌కు రాష్ట్ర నూర్ భాషా, దూదేకుల ముస్లిం మైనారిటీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ సయ్యద్ బాజీ కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దూదేకుల పిల్లలు పదవ తరగతి టీసీల్లో ఇండియన్ హిందూ దూదేకుల అని ఇస్తున్నారని, దీనిని ఇండియన్ ముస్లిం దూదేకుల అని విద్యాశాఖ అధికారులు ఇచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి ఎన్నికల అనంతరం తీసుకెళ్లనున్నామన్నారు. ముస్లింలకు ఇచ్చిన నాలుగు శాతం రిజర్వేషన్లను బిజెపి అధికారంలోకి వస్తే తీసివేస్తుందని, ఆ బిజెపి పార్టీకి అంటగాగే పార్టీలను ప్రజలు విజ్ఞతతో ఆలోచించి ఓటు ఆయుధంతో తరిమికొట్టాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో అమీర్ భాషా, కరీంభాషా, ఖదీర్ భాషా, ఇబ్రహీం, నజీర్ భాషా, సిలార్ భాషా, రియాజ్ భాషా పాల్గొన్నారు.

## ఆరణి గెలుపే లక్ష్యంగా ప్రచారం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు గెలుపు లక్ష్యంగా బలిజసేన రాష్ట్ర అధ్యక్షులు, జనసేన నాయకులు ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రచారం చేపట్టారు. ప్రచారంలో భాగంగా సోమవారం నగర పరిధిలోని 36, 28వ వార్డులలో బలిజ కుటుంబాలను, స్నేహితుల ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంచుతూ గ్లాస్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. జనసేన నేత ఆర్కాట్ కృష్ణప్రసాద్ మాట్లాడుతూ తిరుపతిలో ప్రజాస్వామ్యం నిలబడాలంటే అరణి శ్రీనివాసులు లాంటి వ్యక్తి నాయకత్వం అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బెల్లంకొండ సురేష్, విష్ణువర్ధన్, రామారావు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమ పథకాలు తిరిగి అమలు కావాలంటే జగన్మోహన్ రెడ్డి సీఎం చేయాలి



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** అభివృద్ధి సంక్షేమ పథకాలు తిరిగి కావాలంటే ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి చేయాలని మండల వైఎస్ఆర్ పార్టీ కన్వీనర్ శేఖర్ రాజు అన్నారు. కార్వేటి నగరం మండలం ఎం ఎం ఎలా సం పంచాయతీలో ఎన్నికల ప్రచారాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ కాలంలోనే నియోజకవర్గ అన్ని విధాలా అభివృద్ధి జరిగిందన్నారు. రానున్న ఎన్నికల్లో వైయస్సార్ పార్టీ గెలుపు ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పనిచేసే తిరిగి ఎమ్మెల్యే అభ్యర్థిగా కృపా లక్ష్మి, ఎంపీ అభ్యర్థిగా రెడ్డెప్పను గెలిపించుకోవాలని కార్యకర్తలు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపి లతా బాలాజీ, అర్జునయ్య, కృష్ణాపురం మాజీ జలాశ అధ్యక్షులు చందు రాజు వైయస్సార్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వైసిపి అభ్యర్థి భరత్ గెలిపించాలని ప్రచారం

**శాంతిపురం మేజర్ న్యూస్:** కుప్పం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి కె ఆర్ జె భరత్ గెలిపించాలని శాంతిపురం మండలం రాళ్ళబూదుగూరు పంచాయతీలో ప్రచారాన్ని చేపట్టారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు గురించి ప్రచారంలో నాయకులు ప్రజలకు తెలియజేశారు. ఈసారి ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు సేవ చేసే భాగ్యాన్ని భరత్ కు కల్పించాలని ప్రజలను కోరారు. కుప్పంలో ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటానని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే ముఖ్య ధ్యేయమని మీ అమూల్యమైన ఓటును ఫ్యాను గుర్తుకు వేసి భరత్ కు ఒక అవకాశం కల్పించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ నిసార్, గ్రామ సర్పంచ్ లక్ష్మి మురుగేష్ , ఉప సర్పంచ్ వెంకటరమణ నాయకులు కె.వి కృష్ణమూర్తి, రమేష్ ,మంజు, నాగరాజు  పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాల సృష్టికర్త జగన్మోహన్ రెడ్డి

- పూనబాక, భీమవరంలో వైసీపీ ప్రచారం
- ప్రతి గడపలో కరపత్రాలు పంపిణి చేసిన పోలంరెడ్డి
- కిలివేటి, మద్దిల గెలుపుకు కృషి చేయండి
- మండల పరిషత్ అధ్యక్షులు పోలంరెడ్డి శేఖర్ రెడ్డి



**పెళ్లకూరు, మేజర్ న్యూస్:** దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ , సంక్షేమ పథకాల సృష్టికర్త ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని మండల పరిషత్ అధ్యక్షులు పోలంరెడ్డి శేఖర్ రెడ్డి అన్నారు.నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి ఆదేశాలు మేరకు మండలంలోని వైసీపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పునబాక, భీమవరం గ్రామంలో ప్రతి ఇంటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రకటించిన మేనిఫెస్టోలో అమలు చేయగలిగిన ప్రతి హామీని పొందుపరిచారన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన మేనిఫెస్టో లో 99 శాతం హామీలు అమలు చేసిన ఘనత ఒక్క జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. సుపరి పాలన సాగిస్తున్న జగన్మో హన్ రెడ్డికి రాష్ట్ర ప్రజలు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. జగన్మోహన్ రెడ్డి అంది స్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు కాలంటే ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని తిరిగి అధికారంలోనికి వచ్చే విధంగా ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. అందుకోసం ప్రజలు విజ్ఞతతో ఆలోచన చేసి సూళ్లూరుపేట నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఐన కిలివేటి సంజీవయ్య ను భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.అదేవిదంగా తిరుపతి పార్లమెంట్ వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మద్దిల గురుమూర్తి ని కూడ భారీ మెజారిటీ తో గెలిపించుకోవాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు నన్నం ప్రిస్కిల్లా,సచివాలయ కన్వీనర్లు అట్లా కృష్ణయ్య,పిల్లా శైలజా, ఎంపీటీసీ కుమార్ స్వామి,మండల ఎస్సి సెల్ అధ్యక్షులు చుట్టు గురవయ్య, నాయకులు రమణ రెడ్డి,లింగం నాయుడు,మించల మురళి ,మాజీ సర్పంచ్ కృష్ణయ్య,ఇలుపూరి వెంకటేశ్వర్లు,సత్యం రెడ్డి,పిల్ల చలపతి, సూళ్లూరుపేట సోషల్ మీడియా కో కన్వీనర్ ఇలుపూరి నాగరాజు ,కళ్యాణ్,ధన, కృష్ణ,బాబు,అరవింద్, పార్థు, గణేష్, మాధవ్, వెంకటేష్, రాజా తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో విడుదల


శ్రీకాళహస్తి మేనిఫెస్టో విడుదల చేస్తున్న బొజ్జల సుధీర్ రెడ్డి, టీడీపీ నాయకులు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డి పత్రిక సమావేశం ఏర్పాటు చేసి తెలుగుదేశం అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డి శ్రీకాళహస్తి నియోజవర్గం కోసం ప్రత్యేకంగా రూపొందించిన మేనిఫెస్టోను విడుదల చేయడం జరిగింది. గతంలో జరిగిన గోపాలన్న పాలనలో అభివృద్ధి పనులను సైతం ప్రస్తావిస్తూ రాబోయే రోజుల్లో కూడా మరింత అభివృద్ధికి తోడ్పడుతానని కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

## కోర్టు ఆదేశాలను దిక్కరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి

- భూములు ఇచ్చి నష్టపోయిన రైతులకు రూ. 64 లక్షలు చెల్లించాలి - హేతువాద సంఘం డిమాండ్

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** భగవంతుడిని అని చెప్పుకొని రైతులు వద్ద దౌర్జన్యంగా వారి భూములను లాక్కుని వారికి చెల్లించాల్సిన సొమ్మును చెల్లించకుండా, హైకోర్టులో వేసిన పిటిషన్ రద్దు చేస్తూ తీర్పునిచ్చిన రైతులకు వారి భూమిని స్వాధీనం పరచకుండా అధికారులు కల్కి భగవాన్ నుంచి ముడుపులు తీసుకొని కోర్టు తీర్పును ధిక్కరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని హేతువాద సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నార్నే వెంకటసుబ్బయ్య డిమాండ్ చేశారు. సోమవారం ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతు చంద్రశేఖర్ మరో ఇద్దరుకు సంబంధించిన మూడు ఎకరాల 74 సెంట్లు భూమిని ఆ రైతులకు అప్పగించాలని, 16 సంవత్సరాలుగా రైతులు పడ్డ మనోవేదనకు, పంట నష్టానికి పరిహారంగా 64 లక్షల రూపాయలను కల్కి భగవాన్ ఆశ్రమ నిర్వాహకులు చెల్లించాలని డిమాండ్ చేశారు. కలెక్టర్ కు స్పందనలో అర్జీ ఇవ్వగా ఆ భూమి ఇంకా కల్కి వారి ఆధీనంలోనే ఉన్నదని సమాధానం ఇచ్చారన్నారు. మరి పేద రైతులకు సంబంధించిన భూమిని వారికి అప్పగించడానికి అధికారులు ఎందుకు ఆలస్యం చేస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. కల్కి ఆశ్రమ నిర్వాహకుడు డబ్బులు ఇచ్చి రైతుల భూములు వారికి సొంతం కాకుండా అడ్డుపడుతున్నారని ఆరోపించారు. ఇంత అన్యాయం జరుగుతున్న ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. ఇకనైనా పేద రైతులకు భూమిని తిరిగి ఇచ్చి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో హేతువాద సంఘం సభ్యుడు డాక్టర్ ఏ ఆర్ రెడ్డి, భూ బాధితులు పాల్గొన్నారు.



# అడ్డదారుల్లో గెలవడానికి ఆరణి కుట్రలు: నీలం బాలాజీ

**తిరుపతి మేజర్‌న్యూస్ :** ఆధ్యాత్మిక నగరమైన తిరుపతిలో అడ్డదారుల్లో గెలవడానికి చిత్తూరు నుండి వలస వచ్చిన ఆరణి శ్రీనివాసులు కుట్రలు చేస్తున్నారని వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నీలం బాలాజీ ఆరోపించారు. సోమవారం ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత 40ఏళ్లుగా తిరుపతి పుర ప్రజలకు బాగా తెలిసిన వ్యక్తి భూమన కరుణాకర్ రెడ్డి. కానీ చిత్తూరు నుండి తిరుపతికి వలస వచ్చిన ఆరణి శ్రీనివాసులు భూమన కరుణాకర్ రెడ్డి గురించి ఇష్టానుసారు విమర్శలు చేయడం మంచి పద్ధతి కాదన్నారు. ఎలాగైనా తిరుపతిలో గెలవడానికి కుయుక్త రాజకీయాలు, విమర్శలు చేస్తూ అల్లర్లు సృష్టించడానికి ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. వారే తప్పుచేసి వారే పోలీసులకు, ఎన్నికల అధికారులకు ఫిర్యాదులు చేస్తూ సానుభూతి పొందాలని చూస్తున్నారన్నారు. భూమన కరుణాకర్ రెడ్డి కరోనా సమయంలో తిరుపతి ప్రజలకు అండగా నిలిచి వారి ఆకలి తీర్చారని అన్నారు. సొంతవారే కరోనా వచ్చింది అని 250 మందిని వదిలేసి వెళ్ళిపోతే ఆ అనాధ కరోనా శవాలకు సాంప్రదాయ బద్ధంగా అంత్యక్రియలు నిర్వహించిన గొప్ప వ్యక్తి భువన కరుణాకర్ రెడ్డి అన్నారు. కరుణాకర్ రెడ్డి కడప సంస్కృతి తిరుపతికి తీసుకొచ్చారని ఆరణి శ్రీనివాసులు చెప్పడం సరికాదు. చిత్తూరు సంస్కృతిని తిరుపతికి ఆరణి శ్రీనివాసులు తీసుకొచ్చి ప్రశాంత వాతవరణాన్ని చెదగొడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది నారాయణ రెడ్డి, లీగల్ సెల్ నాయకులు అజయ్ కుమార్, డాక్టర్ రమణ పాల్గొన్నారు.



## వేసవి సెలవుల్లో తరగతులు నిర్వహించే పాఠశాలలపై చర్యలు తీసుకోండి

**పలమనేరు, మేజర్ న్యూస్:** గత కొద్దిరోజులుగా రాష్ట్ర ప్రభుత్వం వేసవి సెలవులను అన్ని పాఠశాలలకు ప్రకటించినప్పటికీ పలమనేరు మండలంలో కొన్ని ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు వాటిని లెక్కచేయకుండా ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా తరగతులు నిర్వహిస్తున్నారు. తరగతులు నిర్వహిస్తున్న పాఠశాలలపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలి ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి లీలారాణి అందుబాటులో లేకపోవడంతో



అక్కడవున్న ఇన్చార్జి గారికి వినతిపత్రం అందుజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ చిత్తూరు జిల్లా కన్వీనర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ... ప్రభుత్వ నిబంధనలను లెక్కచేయకుండా తరగతులు నిర్వహించడం చట్టరీత్య నేరం అన్నారు. ఎండల శాతం ఎక్కువగా ఉన్నందున ప్రభుతం వేసవి సెలవులు ప్రకటించినప్పటికీ వాటిని ఉల్లంఘించి తరగతులు నిర్వహించి విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల యొక్క గుర్తింపు రద్దుచేయాలని ఆయన అన్నారు.ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు వారి పర్సంటేజ్ కోసం ర్యాంకుల కోసం విద్యార్థులు ప్రాణాలు పణంగా పెట్టి తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ విధంగా చేయడం వల్ల విద్యార్థుల ప్రాణాలకు ముప్పు ఉంది కాబట్టి వెంటనే ఈ విధంగా నేరాలకు పాల్పడుతున్నటువంటి ప్రభుత్వ కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాల పైన చట్టరీత్య చర్యలు తీసుకోవాలని అలాగే వారి పాఠశాల యొక్క గుర్తింపును రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విధంగా జిల్లా వ్యాప్తంగా అన్ని చోట్లా జరుగుతున్నాయని విద్యాశాఖ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని లేని యెడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్దయెత్తున ధర్నాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పలమనేరు టౌన్ ఏఐఎస్ఎఫ్ నాయకులు సంజయ్,చరణ్,బాలాజీ,వేణు, తేజేష్ తదితరులు పాల్గొన్నారు.

## యువతకు క్రికెట్ కిట్టు బహుకరణ

**కోట, మేజర్ న్యూస్:** గూడపాకల రామమ్మ జ్ఞాపకార్థం ఆమె తనయుడు గూడపాకల సుబ్బారావు కోట మండలం శ్యామసుందరపురం కాలనీలోని యువతకు సోమవారం క్రికెట్ కిట్టు బహుకరించారు. ఈ సందర్భంగా గూడపాకల సుబ్బారావు మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడలలో కూడా రాణించాలన్నారు . యువత క్రీడల్లో పాల్గొనడం ద్వారా శారీరక,మానశిక అభివృద్ధి జరుగుతుందన్నారు. క్రీడలు ఆరోగ్య పరిరక్షణకు దోహదం



చేస్తాయని,క్రీడల వల్ల దేహదారుఢ్యం పెంపొందుతుందని పేర్కొన్నారు.యువత దేశానికి వెన్నెముక లాంటివారని,ప్రతి ఒక్క క్రీడలలో యువత రాణించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్యామసుందరపురం యువత పాల్గొన్నారు.

## ఎన్నికల్లో చంద్రబాబుకు రాజకీయ సమాధి చేస్తాం

**తిరుపతి, మేజర్న్యూస్:** చంద్రబాబు తన సభల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని చంపేస్తే తప్పేంటి అనే వ్యాఖ్యలు చేయడం ఎంతవరకు సబబని, 14 ఏళ్ల ముఖ్యమంత్రిగా పనిచేసిన ఆయన ఇలాంటి వ్యాఖ్యలు చేస్తూ యువతకు, పార్టీ క్యాడర్ కు ఏమి సందేశం ఇస్తున్నారని వైయస్సార్ అభిమాని బొమ్మగుంట రవి ప్రశ్నించారు. సోమవారం ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి స్థానంలో ఉండే వ్యక్తిపై ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేసిన చంద్రబాబుకు 2024లో రాజకీయ సమాధి కడుతామన్నారు. ఇలా నోటికి వచ్చింది మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగకుండా చూడాలని చూస్తున్నారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి వ్యక్తుల నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కాపాడుకోవాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని చేసుకోవాలని ఆ దిశగా ప్రజలు వైసిపి అభ్యర్థులకు అండగా నిలవాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో దాము, తిమ్మారెడ్డి, కుమారి, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల పాలిట పెనుభూతం ల్యాండ్ టైటిల్ యాక్ట్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగిస్తూ అది చాలాదన్నట్లుగా ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను తీసుకువచ్చిందని, ఇది అమలు చేస్తే ప్రజల పాలిట పెనుభూతంగా మారనుందని టిడిపి పార్లమెంట్ అధికార ప్రతినిధి ఊట్ల సురేంద్ర నాయుడు ఆరోపించారు. సోమవారం ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ల్యాండ్ టైటిల్ యాక్ట్ వలన రాష్ట్రంలోని ప్రజల ఆస్తులకు ఎసరు పెట్టడానికి చేసిన కుట్ర అన్నారు. ఈ యాక్టు లోతుగా పరిశీలిస్తే ప్రజలకు సంబంధించిన ఆస్తుల అసలు ధ్రువపత్రాలు ప్రభుత్వం వద్దనే ఉంచబడతాయన్నారు. ఆ పత్రాలను ప్రభుత్వం వారి వద్ద ఉంచుకొని అప్పులు చేసే



అవకాశం ఉందన్నారు. ఈ క్రమంలో హక్కుదారుడు తన ఆస్తి అసలు పత్రాలను తనకా పెట్టుకోవడానికి, ఇతర అవసరాలకు ఉపయోగించుకునే పరిస్థితులు ఉండవన్నారు. సి-క్రెసిస్ అనే ప్రైవేట్ సంస్థకు ల్యాండ్ టైటిల్ యాక్ట్ అమలు పనులు వైసిపి ప్రభుత్వం అప్పగించనుందన్నారు. ఇదే జరిగితే ఒక ప్రైవేటు వ్యక్తి చేతిలోకి రాష్ట్ర ప్రజల ఆస్తుల అసలు ధ్రువపత్రాలు వెళ్లిపోతాయన్నారు. ఏదేని వివాదాలు తలెత్తితే పదవీ విరమణ పొందిన ఉన్నతాధికారులను ల్యాండ్ టైటిల్ యాక్ట్ ప్రకారం టీఆర్ఓ అధికారిని నియమించే విధంగా నిబంధనలు తయారు చేశారన్నారు. ఈ టిఆర్ఓ అధికారి ప్రభుత్వ ఆధీనంలో పనిచేస్తూ ప్రజల ఆస్తులకు సంబంధించి ఏదేని వివాదం ఏర్పడితే జిల్లా స్థాయిలో ఆ అధికారి ఇదే అంతిమ నిర్ణయంగా నిబంధనలు రూపొందించారన్నారు. ల్యాండ్ టైటిల్ యాక్టును రాష్ట్రంలోని న్యాయవాదులందరూ ముక్తకంఠంతో నిరసిస్తున్నారని, ప్రజలు కూడా అప్రమత్తంగా ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను వ్యతిరేకించాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో శంకర్, వెంకటముని, సాయి, ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

## చంద్రగిరిలో గాజు గ్లాస్ గుర్తు కేటాయింపు

**చంద్రగిరి, మేజర్న్యూస్:** చంద్రగిరి అసెంబ్లీ నియోజకవర్గ ఇండిపెండెంట్ అభ్యర్థికి గాజు గ్లాసు గుర్తును ఎన్నికల అధికారులు కేటాయించారు. దీంతో స్థానిక జనసేన పార్టీ ఇన్చార్జి దేవర మనోహర ఆవేదన వ్యక్తం చేశారు, తమ పార్టీ గాజు గ్లాసు గుర్తును ఇండిపెండెంట్లకు కేటాయించడం తగదని ఎన్నికల రిటర్నింగ్ అధికారి నిశాంత్ రెడ్డిని కలిసి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.



## శ్రీవారి లడ్డూను కించపరిచిన వారిపై చర్యలు తీసుకోవాలి

: రుద్రరాజు శ్రీదేవి

**తిరుపతి మేజర్ న్యూస్ :** పవిత్రమైన తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదాన్ని కించపరుస్తూ గంజాయితో లడ్డును పోల్చిన వారిపై టిటిడి ఉన్నతాధికారులు తీసుకొని కేసులు నమోదు చేయాలని నగరపాలక సంస్థ కో ఆప్షన్ సభ్యురాలు రుద్రరాజు శ్రీదేవి కోరారు. సోమవారం ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు.



తిరుపతి నగరంలో గంజాయిని సమూలంగా నిర్మూలించాలని రెండేళ్లకు మునుపు స్థానిక శాసనసభ్యులు భూమన కరుణాకర్ రెడ్డి తన వ్యక్తిగత రక్షణ సిబ్బందిని పక్కనపెట్టి తిరుపతి శివారు ప్రాంతాలలో ఒంటరిగా తిరిగి గంజాయి సేవించే స్థావరాలను గుర్తించి ఆ ప్రాంతాలపై పోలీసులు నిఘా ఉంచాలని చేసిన ప్రయత్నాలు ప్రతిపక్ష పార్టీలకు గుర్తు రాలేదా అని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో అధికార పార్టీపై ఏదో ఒక నెపాన్ని నెట్టాలనే ప్రయత్నంలో భాగంగా ఇలాంటి నిరాధార ఆరోపణలు, విమర్శలు చేస్తున్నారన్నారు. తిరుపతి స్థానికులుగా ప్రతిపక్ష పార్టీ నాయకులు కూడా గంజాయి సేవించే స్థావరాలను గుర్తించి సమాచారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. జనసేన పార్టీలో అత్యధికులుగా గంజాయి సేవించే బ్యాచ్చే ఉన్నారన్నారు. తిరుపతిలోని ప్రజలు వారి పిల్లలను జనసేన పార్టీ వైపు వెళ్లకుండా చూసుకోవాలని, వెళితే ఇలా గంజాయి మూకలతో కలిసిపోయి అల్లర్లు సృష్టించే స్థాయికి దిగజారి పోతారని అన్నారు. ఎంతో క్రమశిక్షణ గల నాయకుడిగా తమ పార్టీ కార్యకర్తలకు మంచి సదుద్దేశాలను చూపే వ్యక్తి భూమన కరుణాకర్ రెడ్డి అని, ఆయనపై ఇలా చౌక వారు విమర్శలు చేస్తే సహించమని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో కార్పొరేటర్ కుమారి, కవిత, రాధా, శైలు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ సంక్షేమ సారధి సీఎం జగన్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా అడుగడుగునా అణచివేతకు గురవుతున్న బ్రాహ్మణ సమాజాన్ని గుర్తించి వారిని ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపించిన చరిత్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని ప్రభుత్వ దేవదాయ శాఖ సలహాదారుడు జ్వాలాపురం. శ్రీకాంత్ స్పష్టం చేశారు. సోమవారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బ్రాహ్మణ సమాజం నేతలతో కలిసి మాట్లాడారు. తెలుగుదేశం గత 40 ఏళ్లుగా బ్రాహ్మణులను ఉక్కుపాదతంతో అణచివేతకు గురి చేసి దగా చేసిందని విమర్శించారు. టీడీపీ చంద్రబాబు అధికారంలోకి వచ్చాక కరణం వ్యవస్థను తీసివేశారని, వంశ పరంపరంగా వస్తున్న అర్చక. పురోహితుల హక్కులను తొలగించగడంతో పాటు బ్రాహ్మణ ఉద్యోగుల వయోపరిమితిని తగ్గించి, ధార్మిక పరిషత్ ను రద్దు, ఆలయాల కూల్చివేత, సదావర్తు భూముల దోపిడీకి పాల్పడి బ్రాహ్మణుల జీవితాలను మరింత కృంగదీసిన నీచ చరిత్ర టీడీపీదేనన్నారు. గత దివంగత ముఖ్యమంత్రి వైఎస్. రాజశేఖర్ రెడ్డి బ్రాహ్మణుల సంక్షేమాన్ని గుర్తించి వారి అభ్యున్నతికి బాటలు వేశారని తెలిపారు. వైఎస్ఆర్ బాటలో ఆయన తనయుడైన ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి పయనిస్తూ బ్రాహ్మణుల సంక్షేమానికి కృషి చేసి ఆదరించారన్నారు. బ్రాహ్మణులను అనేక పదవులు కల్పించి వారి రాజకీయ ఎదుగుదలకు, అభివృద్ధికి తోడ్పాటు అందించిబ్రాహ్మణ సమాజం ప్రైవేస్ ఆరేసి ప్రభత్సానికి అంద్రగా నిలిచి విజయానికి కృషి చేయడం తథ్యమన్నారు. ఇలాగే నిరంతరం బ్రాహ్మణుల అభ్యున్నతికి కృషి చేయడమేకాక బ్రాహ్మణ వర్గ ప్రముఖుల విగ్రహాలను తిరుపతిలో ఏర్పాటు చేయడంతో పాటు వారి పేర్లతో రోడ్లు ఏర్పాటు చేస్తున్న చరిత్ర ఎమ్మెల్యే భూమనకరుణాకరరెడ్డిదేనన్నారు. రానున్న ఎన్నికల్లో ఆయన తనయుడు అభినయరెడ్డిని ఆశీర్వదించి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బ్రాహ్మణ సంఘం నేతలు సీఆర్ కే. శేషగిరిరావు, సి.రాజ్యలక్ష్మి, భాగవతుల విజయలక్ష్మి, అంజిబాబు, పెరుమాళ్, భాస్కర్, మురళి, సుబ్బయ్య పాల్గొన్నారు.

